ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003,
Office — 72244.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

Regd A 309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానికంగా	పోస్టుద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు.28–00	28–00	35–20
అర్ధ సంవత్సరానికిరు.	12–00	15–00	18–60
మూడు నెలలకు రు.	6–25	8–00	9–80

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్వార్టరియల్ 99 అం॥ వరకు కాలం అం॥ 18	4–00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలకు ,,	3–00
కంపెనీలు టెండర్లు కోర్టు నోటీసులు ,,	6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,,	4–00

సంపుటి 4 : సంచిక 109 * సికిందరాబాద్ 21-1-1964 మంగళవారం * 6 పేజీలు : 7 నయా పైసలు

టాంగనీకాలో తిరుగుబాటు

హోంమంత్రిలూసిండే పలువురు బ్రిటిష్ అధికారుల అరెస్టు

నైరోబీ జనవరి 20 (పి. టి. ఐ)

దారుస్సలామ్‌లోని కోటటో బారాక్స్‌లో ఉన్న టాంగనీకా రైఫిల్స్ ప్రథమ బటాలియన్ గత రాత్రి (స్థానిక కాలమానం ప్రకారం) 2 గంటలకు తిరుగుబాటు చేసినట్టు ఇక్కడికి అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

టాంగనీకాహోమ్‌మంత్రిజాన్ లూసిండేను ఆ బటాలియన్ "అరెస్టు"చేసినట్టు మరో వదముగ్గురు బ్రిటిష్ అధికారులను వారి భార్యలను "పట్టుకొన్నట్టు" ఆ వార్తలను బట్టి తెలుస్తున్నది.

నగర వీధులలో కూడా శాంతిభద్రతలు వినవస్తూడు సైనిక దళాలు, పోలీసులు గస్తీ తిరుగుతున్నారు వీధులను మూసేశారు.

రాయిటర్ విలేఖరి ఇంకాఇలా వ్రాస్తున్నారు.

"నగరంలో ప్రతిచోటా వందలాది మంది సాయుధ సైనికులున్నారు. టాంగనీకా రేడియో ప్రసారాలు ఆగిపోయాయి" అని దారుస్సలామ్‌లో ఉన్న ఒక వ్యక్తి టెలిఫోన్ ద్వారా రాయిటర్‌కు తెలిపారు.

బ్రిటిష్ హైకమిషనర్ హైకమిషనర్ కార్యాలయం ప్రతినిధి ఇ. కె. రెడ్డి చూడడానికిగాను ప్లాట్ హౌస్‌కు వెడదామని బయల్దేరారుకాని ఆయనను సైనికులు దారిలోనే ఆపివేశారు.

"వెళ్ళిలూసిండేను (హోమ్‌మంత్రిని) చూడండి" అని ఆయనకు పలహోఇవ్వబడినట్టు హైకమిషన్ కార్యాలయ వర్గాలవారు చెప్పారు.

వీధిలో లూసిండేతో మాట్లాడుతూ ఉండగా శ్రీ మైల్స్‌ను హైకమిషన్ కార్యాలయాధ్యాక్షుడు శ్రీ వాఘన్‌ను కూడా సైనికులు కస్టడీలోకి తీసుకున్నారని తర్వాత ఒక వార్త వచ్చింది.

అతర్వాత వారిద్దరినీ వదిలేశారని హైకమిషన్ కార్యాలయం వారు చెప్పారు.

"బ్రిటిష్ వారితో మాకేమీ పోరు లేదు వెళ్ళి ఇంటలోనే ఉండి పొండి" అని సైన్యం ఆయనకు చెప్పినది.

పాశుపతాస్త్ర హింసాకాండ గురించి మాత్రం వార్త తెలియరాలేదు

బారక్స్‌లో అలారంమోగించి బ్రిటిష్ అధికారులు డ్యూటీలో చేరడానికి రాగానే వారిని నిర్బంధంలోకి తీసుకున్నారని హైకమిషన్ వర్గాలవారు చెప్పారు.

ఈ చర్యలకు పూర్వ చరిత్ర ఏమిటో ఇప్పటికీ తెలియడంలేదు

దారుస్సలామ్‌నిమానాశ్రయంమూసివేశారు

నగరంలోని ఒకే ఒక టెలిఫోన్ కేంద్రం తిరుగుబాటు దారుల చేతుల్లో ఉన్నది.

సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షుడుగా శ్రీ శివశంకరశాస్త్రి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

శ్రీ తల్లావఝుల శివశంకరశాస్త్రిని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షుడుగా అధ్యక్షుడు శ్రీ బి. గోపాల రెడ్డి నియమించారు. రాష్ట్రపతి ఆస్థానకవి శ్రీ కాళీ కృష్ణార్యను అకాడమీ సభ్యుడుగా కో ఆప్ట్ చేసుకొన్నారు. మరో ఇద్దరినికోఆప్ట్ చేసుకోవడంసంభవం.

విమానం తప్పిపోయినట్టు ఈజిప్ట్ ప్రకటన

కైరో, జనవరి 20 (రాయిటర్)

అక్యూరబ్ రివల్లీకు చెందిన ఒక విమానం పోయినదని కైరోపత్రికలో నేడు మొదటిపేజీలో వార్త ప్రచురించారు. "ఉత్తర సినాయ్ ప్రాంతంలో శిక్షణ కార్యక్రమంలో" పాల్గొన్న సందర్భంలో" ఈ శిక్షణ విమానం తప్పిపోయినదని అల అహామ్ పేర్కొన్నది.

చెకోస్లవేకియాలో నిర్మితమైన విమానం దారి తప్పడానికి వాతావరణ పరిస్థితులే కారణమై ఉంటాయని ఆ పత్రిక పేర్కొన్నది. ఆ విమానంలోని పైలట్ పేరు మహమూదీ హిల్మీ అబ్బాస్ అని ప్రకటించారు.

కెప్టెన్ హిల్మీ అనే వ్యక్తి ఇజ్రాయిల్ వైమానిక స్థావరంపట్ల విమానాన్ని నిలిపి ఆశ్రయం కోరినట్టు టెల్ అవీవ్ నుండి ఒక వార్త వచ్చినవిషయం పాఠకులకు విదితమే "ఈజిప్టువలె రావాలని పెక్కు వార్తలు ప్రకటించినే నిర్ణయించుకొన్నట్టు" ఆ పత్రికా విలేకరుల గోష్ఠిలో ఆయన తెలిపారు. అయితే ఈ నిర్ణయం గైకొనడానికి గల కారణాలను వివరించడానికి మాత్రం ఆయన నిరాకరించారు.

సిరియాలో రాజకీయ ఖైదీల విడుదల

డెమాస్కస్, జనవరి 20 (యునైటెడ్)

సిరియా భద్రతాశాఖ మాజీ ప్రధాధికారి లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ అల్ ఖర్రాహేను మరో ఎదుగురు అధికారులను నేడు జైలునుండి విడుదల చేశారు. గత జూలైలో జరిగిన విఫల తిరుగుబాటు అనంతరం వీరిని అరెస్టుచేశారు. ఈ చర్య అరబ్ శిఖరాగ్ర సభలో వివిధ అరబ్ దేశాల మధ్య కుదిరిన సామరస్యం ఫలితమేనని అభిజ్ఞులు భావిస్తున్నారు.

గోవాలో స్థాపించే ఇనుము కర్మాగారం ఉత్పాదకశక్తి పెంపుదల

పాంజిమ్ జనవరి 20 (పి టి ఐ)

గోవాలో నిర్మించనున్న కర్మాగారం ఏడుక్కు ఇనుము ఫ్యాక్టరీ పాలీనా ఉత్పాదక శక్తి లక్ష టన్నుల నుండి మూడు లక్షల టన్నులకు కేంద్రప్రభుత్వం పెంచిన విషయం చెప్పినట్టు నేడిక్కడ తెలియవచ్చింది జర్మన్ వాణిజ్య సంస్థ తోడ్పాటుతో ఒక గోవన్ సంస్థ ఈ ఫ్యాక్టరీని నెలకొల్పుతుంది

ఆఫ్రికా నాయకులను వశపరచుకోడానికి చౌ తాపత్రయం

బొమాకో జనవరి 20 (ఎపి)

తమ దేశంలో పుట్టుకవచ్చిన వ్యవస్థను ఆఫ్రికాలో ప్రవేశ పెట్టాలని చైనా కాంక్షించడం లేదని అబీన విధానాన్ని అవలంబిస్తున్న మాలే వాయకులకు చైనా ప్రధాని చౌఎన్-లై చెప్పారు.

"స్నేహమనే ఒకరి ఆలోచనలను ఇతర వ్యక్తుల నెత్తిన రుద్దడం కాదు" అని యూనియన్ సోడానెయిస్ పార్టీ కార్య నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతూ చౌ అన్నారు

ఆఫ్రికా దేశాలలో చైనా గురించి వెలిబుచ్చబడుతున్న భయానికి సమాధానంగా ఆయన ఈ విషయం చెప్పారని వెల డవుతున్నది. టునీషియాఅధ్యక్షుడు హబీబ్ బోర్గిబా ఈ అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా చౌఎన్-లైకి తెలియ పరచిన వారిలో మొదటివారు

"మరొకరి జీవితంపై పెత్తనం చెలాయించాలనే యోచన చైనాకు లేదు" అని చౌఎన్-లై అన్నారు.

చైనాను గుర్తించనున్నట్టు జపాన్‌కు ఫ్రాన్స్ లేఖ

టోకియో, జనవరి 20 (ఎ. పి)

ఫ్రాన్సు కమ్యూనిస్టు చైనాతో దౌత్య సంబంధాలు నెలకొల్పదలచినట్టు జపాన్‌కు తెలిపినదని టోకియో వార్తా పత్రికలు ప్రకటించాయి.

చిన్న వర్తకుల ఇబ్బందుల నివారణే ప్రభుత్వ ఉద్దేశం

అమ్మకంపన్నుచట్టసవరణపై ఆర్థికమంత్రివివరణ: వాణిజ్య మండలి ప్రాంతీయ సభలో ప్రసంగం

విజయవాడ, జనవరి 20 (పి.టి ఐ)

చిన్న తరహా వర్తకుల ఇబ్బందులను తొలగించడానికి అధికారులు బాధపెట్టడాన్ని" నివారించడానికే అమ్మకం పన్ను సవరణచటం క్రింద ఇటీవల చేసిన నిబంధనల ఆశయమని ఆర్థిక వాణిజ్య పన్నుల మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ప్రాంతీయ సభ ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు

ఇతర రాష్ట్రాలలో అమలులో ఉన్న చట్టాల నమూనాలో ఈసవరణ చట్టాన్ని రూపొందించినట్టు ఆయన తెలిపారు

వాణిజ్య రంగంలోని వివిధ వర్గాల మండి అమ్మకంపన్ను సలహా సంఘానికి పెక్కు సిఫారసులు అందాయనీ ఆ సంఘం సిఫార్సులు చేయడంలో వాటికి తగు ప్రాధాన్యతఇచ్చినదనీ ఆయన అన్నారు.

వర్తకుల ఇబ్బందులను ప్రభుత్వానికి తెలపడమేకాక వర్తక వాణిజ్య రంగాలలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలమీద విధానాలనూ వారికి వివరీకరించడం ద్వారా సమన్వయ సాధక సంస్థగా వాణిజ్య పరిశ్రమల మండలి వ్యవహరించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు,

శ్రీ కె. ఎస్. డబ్ల్యు అధ్యక్షత వహించిన ఈ సభకు 200 మందికి పైగా ప్రతినిధులు హాజరైనారు

అమ్మకం పన్ను సవరణ

ఇటీవల చేసిన నిబంధనలను "పునఃపరిశీలించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ సభ తీర్మానించింది. ఈ విషయంపై ప్రభుత్వం తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపే అధికారాన్ని సమాఖ్య అధ్యక్షునికి సభ వంక్రమించవేసింది

జాతీయ మాని తిరిగి చెల్లించవలసిన మొత్తాలను మాని ఒక పద్దునుండి మరో పద్దుకు సర్దుబాటుచేసుకోడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం, కేంద్ర అమ్మకం పన్నుచట్టం క్రింద లెక్కలను ఒకేసారి తుదిస్వరూప మివ్వడానికి ఉత్తర్వులు జారీచేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ మరో తీర్మానాన్ని సభ ఆమోదించింది

ధరలను కంట్రోల్ చేస్తూ ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వులలోని "వ్యాఖ్యాపాలనా ఆచరణ యోగ్యం కాని అంశాలను" ప్రభుత్వ దృష్టికితెచ్చి అధికారాన్ని సమాఖ్య అధ్యక్షునికి ఇస్తూ మరో తీర్మానాన్ని సభ ఆమోదించింది. "చట్టబద్ధులైన వ్యాపారస్తులకు" ఈ అంశాలు "బాధాకరంగా పరిణమిస్తాయని వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ప్రాంతీయ సభ ఈ తీర్మానంలో పేర్కొన్నది.

రైల్వేస్టేషన్ నిర్మాణానికి ఇప్పగూడ పద్ధ స్థల పరిశీలన

(ఆంధ్రభూమి విలేకరి)

రఘునాథపల్లి, జనవరి 20

గోవర్ధనగిరి, రాఘవపూర్ ల మధ్య వున్న గ్రామస్తుల సౌకర్యార్థం జనగామ కాలూకా ఇప్పగూడా గ్రామం వద్ద కొత్తగా రైల్వేస్టేషన్ నిర్మించడానికై రైల్వే ఇంజనీర్లు స్థానిక తహసీల్ అధికారులు స్థల పరిశీలన చేపారు రైల్వే స్టేషన్‌ను నిర్మించడానికై ఏర్పాట్లు చురుకుగా జరుగుచున్నవి.

యు. పి. కాంగ్రెస్ సభ్యుని బహిష్కరణ

నిరసనగా కార్యవర్గ సమావేశం నుండి ముగురి వాకౌట్

లక్నో జనవరి 20 (యు.ఎన్.ఐ)

పార్టీ పత్రికా రేక చర్యలకు పాల్పడ్డారన్న కారణంచేత ఒక కాంగ్రెస్ సభ్యుని పై చర్యలను గైకొనడానికి ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం నిన్న తీర్మానించినందుకు నిరసనగా రాష్ట్ర సహకార మంత్రి శ్రీ బహార్సీ దాస్‌తో సహా ముగురు కార్యవర్గ సభ్యులు నిన్న పదినిమిషాలసేపు సమావేశమునుండి వాకౌట్ చేశారు.

మిగతా ఇద్దరు సభ్యులేవేర్లు శ్రీ మంగళాప్రసాద్, శ్రీ దర్బారీలాల్ కర్మ

జిల్లా పరిషత్ అధ్యక్ష ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేసినందుకు రాంపూర్ జిల్లా కాంగ్రెస్ సభ్యుడు నవాబ్ అలీఖాన్‌ను కార్యవర్గం మూడేళ్ళపాటు పార్టీనుండి బహిష్కరించినది.

ఈ కేసుపై దర్యాప్తు జరిపిన ఎలిపి పరిశీకుడు తమ నివేదికలో నవాబ్ అలీఖాన్‌కు వ్యతిరేకంగా తీర్పునిచ్చారు.

ఐదు లక్షల రుణం కోరాలని కర్నూలు మునిసిపాలిటీ నిర్ణయం

కర్నూలు, జనవరి 20

కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం 18 వ తేదీన చిత్తరంజన్ హాలులో చైర్మన్ శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన జరిగినది

కౌన్సిల్ వారు లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ వారికి ఐదు లక్షల రూపాయల రుణానికై దరఖాస్తు పెట్టుకొనడానికి తీర్మానించారు.

పట్టణంలో ప్రజల ఆరోగ్యానికి తంగ కరముగా నిత్యంలేకుండా తిరిగుచున్న కుక్కలు పందులను నిర్మూలించాలన్న ప్రతిపాదనను ఆమోదిస్తూ అందుకు రూ. 1000-00 మంజూరు చేసారు.

పియర్సన్ స్వదేశానికి

ఒట్టావా, కెనడా, జనవరి 20 (ఎ పి)

కెనడాప్రధాని శ్రీ లెస్టర్ పియర్సన్ ఫ్రాన్సులో ఐదుదినాల అధికార పర్యటనను ముగించుకొని ఇవ్వాళ ఉదయం వచ్చారు

అమెరికా ఉపగ్రహ ప్రయోగం

వాండెన్‌బర్గ్ వైమానిక దళస్థావరం (కాలిఫోర్నియా), జనవరి, 20 ఎ పి

అంతరిక్షంగా భూమిచుట్టూ తిరిగే రోదసి వౌకను అమెరికా వైమానిక దళం నిన్న ప్రయోగించింది.

టాంగనీకా హోంమంత్రి లూసిండే

జోర్డాన్ నదీజలాలను మళ్ళించడానికే ఇజ్రాయిల్ నిర్ణయం

జెరూసలెమ్ జనవరి 20 (ఎ ఎఫ్ పి)

జోర్డాన్ నదీజలాల మళ్ళింపు పథకాన్ని కొనసాగించవలసిన దేనే అధికార ప్రకటనను ఇజ్రాయిల్ మంత్రివర్గం నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది

"అరబ్ రాజ్యాల ఐదరి పు" వల ఈ కార్యక్రమానికి భంగకరంగా పాటిల్లినదనీ కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు

అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభ నిర్ణయాలపై విదేశాంగ మంత్రి నివేదిక చదివారు

జెనీవా మహాసభకు బ్రిటిష్ విదేశాంగ మంత్రి పయనం

లండన్ జనవరి 20 (ఎ పి)

బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ పీటర్ థామస్ ఇక్కడనుండి విమానంలో బయలుదేరి జెనీవా వెడుతున్నారు మంగళవారంనాడు ప్రారంభమైన 17 దేశాల నిరాయుధీకరణ మహాసభలో బ్రిటిష్ ప్రతినిధి వర్గానికి శ్రీ పీటర్ థామస్ నాయకత్వం వహిస్తారు

నిరాయుధీకరణ సమస్యను గురించి చర్చించిన ప్రతిష్టభన్ని తొలగించటానికి ఏవైన క్రొత్త ప్రతిపాదనలను శ్రీ థామస్ ప్రతిపాదించే విషయం తెలియటంలేదు

చర్చిత చర్యణంగా చెప్పిన విషయాలనే తిరిగిచెప్పటం ప్రసంగాలు చేయటం పుండదనీ పరిస్థితాంశాన్ని ఆయన పునరుద్ఘాటిస్తారనీ సన్నిహిత వర్గాలవారు భావిస్తున్నారు

జెనీవాకు సోవియెట్ ప్రతినిధిరాక

జెనీవా జనవరి 20 (ఎ పి)

పదిహేను దేశాల నిరాయుధీకరణ మహాసభలో సోవియెటు ప్రతినిధియైన శ్రీ సెమియాన్ కె సిలాపిన్ మంగళవారం నాడు ఇక్కడ ప్రారంభమయ్యే సంభాషణలలో పాల్గొనటానికి ఇవ్వాళ ఇక్కడికి వచ్చారు

మేము నిరాయుధీకరణను కాంక్షిస్తామని ఈ విషయంలో ఎంత పరకు స్వేచ్ఛతో కృషిచేయగలము కాగలదో మా భాగస్వాములపైన ఆధారపడి ఉంటుందని" ఆయన చెప్పారు.

రఘునాథపల్లి రైల్వే బ్రిడ్జి తనిఖీ

రఘునాథపల్లి, జనవరి 20

సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ రతన్‌లాల్ ఇటీవల హైదరాబాదు మండిపస్తూ పరకాలపూర్ వాగువద్ద వున్న రైలు బ్రిడ్జిని పరిశీలించారు.

లోగడ ఇక్కడనే బ్రిడ్జికూలి ఎస్ప్రెస్ పడిపోయింది ఈ ప్రదేశంలో ఫ్లైఓవర్ మార్గం నిర్మించే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది

రఘునాథపల్లి రైల్వేస్టేషన్ పద్ధ లెవెల్ క్రాసింగ్ స్థానే ఓవరి బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు లోగడ చేసిన విజ్ఞప్తి సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు లెవెల్ క్రాసింగ్ గేటు స్థలాన్ని పరిశీలిస్తారు.

నర్సరావుపేటలో మశూచి నిర్మూలన పథకం అమలు

నర్సరావుపేట జనవరి 20

మశూచి నిర్మూలన పథకం క్రింద 80 మంది ఉద్యోగులు పట్టణ పురుషులకు టీకాలు వేస్తున్నారు ఈ సందర్భంలో ప్రజలకు సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూనారు పోస్టర్ ఇవ్వడం జరిగింది అని ఒక ప్రకటన చేసారు.

జాంజిబార్ సుల్తాన్ మాంచెస్టర్ రాక

మాంచెస్టర్, ఇంగ్లాండ్, జనవరి 20 (రాయిటర్)

పదవీచ్యుతుడైన జాంజిబార్ సుల్తాన్ తిరుగుబాటు వెళ్ళిన ప్రత్యేక విమానం, ఇవ్వాళ రాత్రి మాంచెస్టర్ విమానాశ్రయానికి చేరింది.

రీ మధ్యప్రయాణికులుగల ఈ విమానం లండన్‌లో ఆగి వుండవలసింది కాని దట్టమైన మంచువల్ల మార్గాన్ని మరిస్తించవలసి వచ్చింది.

తూర్పు ఆఫ్రికాలోని స్పైస్ దీవులలో ఏర్పడిన తిరుగుబాటు కారణ ఫలితంగా ప్రభుత్వాన్ని కూలద్రోసి అయన విధిగా వెళ్ళిపోవలసిన పరిస్థితులు ఏర్పడిన వారంరోజులకు, 33 సంవత్సరాలు వయసుగల సుల్తాన్ బ్రిటన్ చేరారు సుల్తాన్‌తో కూడా ఆయన కుటుంబీకులు, పరివారం ఉన్నారు.

"జాంజిబార్‌లో జరిగిన తిరుగుబాటు విషాదకరమైన సంఘటన" అని సుల్తాన్ పత్రికావిలేకరులకు చెప్పారు.

"ఈ దేశంలో ఉన్నందుకు చాలా సంతోషంగాఉన్నదని ఆయన అన్నారు. బ్రిటిష్ ప్రభానికి కలుసుకోవటం ఆయన కార్యక్రమాలలో ప్రథమభాగమని సుల్తాన్ చెప్పారు.

జాంజిబార్‌కు తిరిగి వెళ్ళే అవకాశాలను గురించి వ్యాఖ్యానించటానికి సుల్తాన్ నిరాకరించారు

జాంజిబార్‌లో ఉన్న బందువులు స్నేహితుల విషయంలో భీతి చెందవలసిన అగత్యం ఉన్నదాయని ప్రశ్నించగా కొనుంది వామి మిత్రులు కొందరు ఇటువంటి వత్యులలో సంతమంది, బాధితులుకూడా అక్కడనే ఉన్నారు అని ఆయన జవాబు చెప్పారు.

తిరుగుబాటు జరగటానికి పూర్వం తిరుగుబాటు నాయకుడైన ఒకల్లోను గురించి విన లేదని సుల్తాన్ అన్నారు బ్రిటిష్ నుండిపస్తు అతనిలెప్పరి పట్టుకుంది సహాయం చేయటానికి వారాలు రాలేదని ఆయన తెలిపారు

ఎప్పుడో ఒకవాడు అరగ వెళ్లాలని మనస్సూన్నగా కోరుతున్నాము. అని ఆయన అన్నారు.

కృశ్చేవ్ ప్రతిపాదన విస్తృతీకరణకు జాన్సన్ సూచన

వాషింగ్టన్, జనవరి 20 (ఎ పి)

దురాక్రమణకు తల పడకుండా ఉండేందుకు పంచ రాజ్యాలన్నీ ఒప్పందం కుదుర్చుకోవాలనే తమ ప్రతిపాదనలో మరికొన్ని విషయాలు చేర్చాలని పశ్చిమ బెర్లిన్ భద్రతకు అవకాశాలను విస్తృతం చేయాలని సూచిస్తూ కృశ్చేవ్‌కు జాన్సన్ లేఖ వ్రాసారు.

అంతర్జాతీయ ఒప్పందం కుదుర్చుకొనే ముందు దృష్టిలో ఉంచుకోవలసిన అంశాలను అయన సూచించారు. ఈ అంశాల ప్రకారం కుదుర్చుకోబోయే ఒప్పందం కృశ్చేవ్ సూచించిన దానికంటె మరింత విస్తృత ప్రాతిపదికపై ఉంటుందని ఆయన అన్నారు.

పరిహద్దు వివాదాల పరిష్కారానికి బలప్రయోగానికి పూనుకోకుండా మనిషి ప్రపంచరాజ్యాలన్నీ ఒప్పందం కుదుర్చుకోగలవని గత వలె శివతేదీన సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఒక ప్రతిపాదన చేసిన విషయం పాఠకులకు విదితమే.

బెర్లిన్ సమస్యను కానీ కమ్యూనిస్టు పాలనలోని తూర్పు జర్మనీనుండి పశ్చిమ బెర్లిన్‌లోకి వెళ్ళే మార్గాలలో రాకపోకల విషయాన్ని కానీ ఆయన స్పష్టంగా పేర్కొనలేదు. కానీ అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చుకొన్న లేక ఆలోచాలను పాటిస్తున్న ప్రాంతాల పాలకవ్యవస్థను కానీ ఆ ప్రాంతాల రాకపోకలకు చేసుకొన్న ఏర్పాట్లను కానీ బలప్రయోగంద్వారా మార్చడాన్ని లేక ఆక్రమణాన్ని నిషేధిస్తూ ఒప్పందం కుదుర్చుకోవాలనే బెర్లిన్ సమస్యలో పెట్టుకొనే అయన సూచించారని అమెరికా అధికార వర్గాలవారు అన్నారు.

అణ్వస్త్రాల ఉత్పత్తిలో పోటీని, అణ్వస్త్ర వ్యాప్తిని నివారించడానికీ, దురాక్రమణను, ప్రధ్వంసక చర్యలను నిషేధించడానికి తమతోపాటు నిర్దిష్టమైన చర్య" గైకొనాలని కృశ్చేవ్‌కు అయన విజ్ఞప్తి చేసారు.

"అన్ని రకాల యుద్ధాలను కాకపోయినా యుద్ధాలనే వ్యతిరేకిస్తూ తదనుగుణ్యమైన విధానాలపై అస్పష్టమైన ప్రకటనలు చేయడానికి బదులు నిర్దిష్ట సమస్యలు, ప్రతిపాదనలపై లక్ష్యసిద్ధికి అంతరం దీర్ఘకాల కృషిచేయాలి" అని అయన అన్నారు.

భూభాగం కొరకు యుద్ధాలను నిషేధిస్తూ ఒప్పందంకుదుర్చుకోవాలనీ, వలస వ్యతిరేక పోరాటాలకు, మాత్రం దానిని వర్తింప చేయరాదనే కృశ్చేవ్ వాదనవల్ల త్రైవాన్‌ను స్వాధీన పరచుకోవడానికి కమ్యూనిస్టు చైనా చర్య గైకొనడానికి వీలు ఉంటుందనీ అందువల్ల "పాలక వ్యవస్థ" విషయాన్ని జాన్సన్ ప్రస్తావించారనీ అధికారులు అన్నారు.

అంతర్జాతీయ ఒప్పందం కుదుర్చుకోవటం పట్ల కృశ్చేవ్‌కు అపారమైన ఉండే పక్షంలో అన్ని విషయాలపైన అమెరికా రహస్యాలు, ప్రపంచరాజ్యాలు కూడా చర్చలు జరపవలసి ఉంటుంది.

క్రొత్త ఒడంబడిక కుదుర్చుకోవాలని నిశ్చిష్టంగా అయన సూచించినప్పటికీ కొన్ని సూచనలు సూచించడంవల్ల క్రొత్తదానిని సూచించినట్టే భావించవలసి వస్తుంది.

కృశ్చేవ్ లేఖకు పంపిన ఈ సమాధానం జనీవా ప్రభాలాని కన్నా బాగా ఉపయోగపడుతుంది కృశ్చేవ్ వ్రాసిన లేఖను వైట్ హౌస్‌లోనూ, అమెరికా విదేశాంగశాఖలోనూ ప్రచార ప్రాధాన్య ప్రకటనగానే పరిగణించారు. ఈ సూచనలపై ఒప్పందం కుదుర్చుకొంటే అమెరికా అభీష్టానికి అనుగుణంగా ప్రపంచంలోని వివిధ విషయాలపై చరతులు విధించడం జరుగుతుందని అధికారులు అన్నారు.

రష్యాకు వచ్చి విశ్రాంతి గైకొనవలసిందిగా నెహ్రూకు క్రుశ్చేవ్ ఆహ్వానం

న్యూఢిల్లీ జనవరి 19

సోవియెట్ యూనియన్‌కు వచ్చి విశ్రాంతి గైకొనవలసిందిగా శ్రీ కృశ్చేవ్ ప్రధాని నెహ్రూను ఆహ్వానించారు.

సోవియెట్ ప్రధాని ఆహ్వాన సందేశం మాస్కోలో భారత రాయబార ద్వారా నెహ్రూకు పంపబడినది.

కేంద్ర మంత్రివర్గంలో లాల్ బహాదుర్ శాస్త్రి పునః ప్రవేశావకాశం

కేబినెట్ హోదాతో శ్రీసంజీవయ్యకు స్థానం తథ్యం

న్యూఢిల్లీ జనవరి 19 (పి టి ఐ)

కేంద్ర మంత్రివర్గ విస్తరణకు తత్ఫలితంగా శాఖల పునర్విభజనకు ప్రధాని నెహ్రూ యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ విషయంపై అధికార ప్రకటన ఈ వారాంతంలోనే వెలువడటం సంభవం ఈ మార్పులను పట్టి చెల్ 10వ తేదీన పార్లమెంట్ బడ్జెట్ సమావేశ ప్రారంభ మయ్యే సందర్భంలో ప్రకటించాలని తొలుతలో నిర్ణయించారు అయితే అంతకుముందుగానే ప్రకటన వెలువడటం సంభవమని తెలుస్తున్నది

శాస్త్రిజీ పదవిని పునరుద్ధరించుకొని గత ఆగస్టులో పదవీ త్యాగం చేసిన శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి [illegible] వర్గంలో పునఃప్రవేశ [illegible] తెలుస్తున్నది [illegible] పదవిలో [illegible]

శ్రీ [illegible] ప్రధాని నెహ్రూను, రాష్ట్రపతులను [illegible] కేబినెట్ హోదాతో శ్రీ సంజీవయ్యకు స్థానం అలించడం ఇప్పటికే తథ్యమనే తెలుస్తున్నది

హోంశాఖామంత్రి శ్రీ జి యల్ నందా ప్రస్తుతం కార్మిక, ఉద్యోగసాధక శాఖలను కూడా నిర్వహిస్తున్నారు కార్మిక పరిపాలనా శాఖల స్టేట్ మంత్రిగా శ్రీ జయల్ హాతి అయనకు తోడ్పడుతున్నారు శ్రీ సంజీవయ్య కార్మిక శాఖ మంత్రిగా నియమితులైనారనే శ్రీ హాతి పరిపాలనాశాఖను నిర్వహిస్తారని తెలుస్తున్నది

పౌర మోటారు వ్యవహారాలశాఖామంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా శాఖలు ఎత్తివేయబడినా సమాఖ్యాలు ప్రభుత్వశాఖలు కూడా నిర్వహిస్తున్నారు పౌర మోటారు వ్యవహారాలశాఖలు కూడా అయనకు అప్పగించినట్టు తెలుస్తున్నది. అయితే ఆయన త్వరలో ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా నియమితులైనారనే వార్తలు వస్తున్నవి

మంత్రివర్గ మార్పులను గురించి పరామర్శించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో చర్చ చేయడం కోసం శ్రీ కామరాజ్ రేపు ఇక్కడికి రానున్నారు

ఈ సందర్భం నిజాంరావు కనిపించిన గిస్తున్నట్టు మూడు రోజుల శిక్షణదని తెలిపారు చేస్తారు సమయంలో అయన పాల్గొనలేదు

'సర్వరాపరమేశ్వరి ఫలకం' ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ జనవరి 20

మహబూబ్‌నగర్ సానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈ నెల 1 వ తేదీన కన్యకాపరమేశ్వరి శతక [illegible] విష్కరణ జరిగింది ఉపదర్శనలో జరిగినమహా వేళానికి చదివయ్య అధ్యక్షత వహించారు పోలిసెట్టి సర్వత రాజు పద్య వేళాన్ని ప్రకటించి స్తూ గ్రంథ రచయిత లోటుపల్లి కృష్ణమూర్తి కవి రచించిన కన్యకాపరమేశ్వరీ శతకంలో పద్యాలను చదివారు అర్థాన్ని వివరించి పద్యమును కవికి ఒక ఉత్తరము వ్రాసారని చదివారు

ఈ సందర్భం నిజాంరావు కవి [illegible] మూర్తి తన శిష్యుడని తెలిపారు చేస్తారు సమయంలో అయన [illegible] చేశారు

పంచాంగం

మంగళవారం

21-1-64

శ్రీ శోభకృతు నామ సంవత్సర మాఘశుద్ధ సప్తమి రాత్రి 11-52 వరకు. తేదీ రాత్రి 9-28 వరకు వర్జ్యం ఉదయం 9-53 మొదలు 11-26 వరకు.

(రథ సప్తమి)

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు మంది ప్రత్తినూలు నిలకడ, మూడు గింజలు తేజి. పసుపు, వార జనుము తేజి

రైతులకు:- అన్ని వ్యవసాయ పనులకు అనుకూలమైనరోజు

మంచి చెడ్డలు:- ప్రయాణాలకు వ్యాపారవృద్ధికి. అధికారుల దర్శనమునకు, గృహములు మారుటకు డబ్బు లావాదేవీలకు, స్థిరాస్తి పరిష్కారాలకు శుభకార్య నిర్ణయాలకు, వ్యాయామ క్రీడలకు. పబ్లిక్సులేషన్‌కు మంచిది.

అదృష్ట సంఖ్యలు:- 359

ఆంధ్రభూమి

మంగళవారం, 21 జనవరి, 1964

కమ్యూనిస్టురాజకీయాలు విద్యార్థి లోకం

విజయవాడలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ 29వ సమావేశం వివరాలు కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా దృష్టికి వచ్చి ఉండవు. విద్యారంగంలో రాజకీయాలు ప్రవేశించి వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయనీ, అవాంఛనీయ పరిణామాలు తెచ్చి పెడుతున్నాయనీ, యీ మధ్యనే శ్రీచాగ్లా విమర్శించారు. విద్యారంగంలో జోక్యం చేసుకోవద్దని రాజకీయ పార్టీలను హెచ్చరించారు. అటువంటి హెచ్చరికలను వినిపించుకునేదెవరు? వ్యర్థమైన ఆయన హెచ్చరిక యింకా గాలిలో వినిపిస్తూనే ఉంది, విజయవాడలో విద్యార్థి ఫెడరేషన్ వ్యవహారమూ చిలిపోయిందని వార్త.

ఎందుకు చీలిపోయిందంటే, అందులో అతివాదులు, మితవాదులు అని రెండు వర్గాలున్నాయట. అంటే మరేం లేదు. చైనా లాబీ, రష్యాలాబీ అని అర్థం. కమ్యూనిస్టు పార్టీలోని చీలికలే యిందులోనూ ప్రతిబింబిస్తున్నాయి. విద్యార్థిలోకంలో కమ్యూనిస్టులు తీవ్రంగా కృషి చేస్తారని అందరికీ తెలుసు; పాలకవర్గానికి సైతం తెలుసు. కాంగ్రెస్ అధ్వర్యాన పని చేసే విద్యార్థి సంఘాలు ఉన్నప్పుడు కమ్యూనిస్టు సంఘాలెందుకుండవు?

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ రాజకీయంగా అమితచైతన్యవంతంగానే ఉందని చెప్పాలి. కమ్యూనిస్టు కేంద్ర కార్యవర్గంలో ఉన్న సిద్ధాంత విభేదాలను ఫెడరేషన్ నాయకులు కూడా శిరసావహించి తాము కూడా చీలిపోయారు. రెండవ ముఠా వారు తమ సమావేశాన్ని వేరే గుంటూరులో జరుపుతారట. చైతన్యవంతమైన విద్యార్థిలోకానికి పచ్చే రెండు నెలలూ ముఖ్యతగాయిదాతోనే సరిపోతుందన్న మాట. సమస్యలూ పరిష్కారాలూ గురించి ఆలోచించడానికి తీరిక ఉండదు అంతకన్న రాజకీయాలు ముఖ్యంగదా!

జాతీయ భావాన్ని పెంపొందించుకోవలసిన విద్యార్థి లోకంలో చైనా అనుకూల వర్గం ఒకటి తయారయిందంటే యువతరం భావి నూతన ఆరోగ్యం ఏ స్థితిలో ఉందో పెద్ద వ్యాఖ్యానించనక్కరలేదు చైనా ముప్పు గడచి పోయిందని యింకా అనలేము అత్యవసర పరిస్థితి చట్టం అమలులో ఉంది ఇన్నీ అటుంచి, మాతృభూమి పట్ల అభిమానాన్ని చంపుకొని అంతర్జాతీయ కమ్యూనిస్టు సిద్ధాంతాల రగడలో పడి కొట్టుకుపోవలసినంత దుస్థితికి మన విద్యార్థులు వచ్చారంటే లోపం సాంఘిక వ్యవస్థలో ఉందా. తలిదండ్రుల ఉదాసీనతలో ఉందా. ఉపాధ్యాయులలో ఉందా?

విజయవాడ సభల సందర్భంలో మరొక ఉపాధ్యానం ఉంది. ఆ సభలకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు శ్రీ బి వి. సుబ్బారెడ్డి కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావూ. సందేశాలు పంపించారని పత్రికలలో వెలువడింది. కమ్యూనిస్టుల ప్రాబల్యంలో - అందులోనూ అతివాదవర్గం (అనగా చైనా లాబీ) ప్రాబల్యంలో ఉన్న విద్యార్థి ఫెడరేషనుకు స్పీకరూ, కౌన్సిలు అధ్యక్షులూ సందేశాలు పంపించారంటే ఏమనుకోవాలో తెలియడం లేదు. చైనా లాబీ అనుబంధ సంస్థలకు కూడా యీ పెద్దలు సందేశాలు పంపించారంటే, తెలిసి చేశారను కోవాలా, తెలియక చేశారను కోవాలా? ఈ వార్త కొంచెం విచిత్రంగానే ఉంది. రాజకీయాలతో ప్రమేయం లేని సాంస్కృతిక, సాంఘిక సంస్థల సభలకు సందేశాలు పంపించడం పరిపాటి విద్యార్థి లోకంలో రాజకీయాల జోక్యాన్ని ఖండించవలసిన పెద్దలు, అటువంటి సభలకు సందేశాలు కూడా పంపిస్తే, శ్రీచాగ్లా వంటివారి హెచ్చరికలకు విలువ ఏముంటుంది?

స్వాతంత్ర్యం వచ్చిన తరవాత విద్యారంగం క్రమంగా అయోమయంగా తయారైనేడొక సరక్షి భస్థితికి వచ్చింది. విద్యాప్రమాణాలు పడిపోవడమేకాక. రాజకీయాలు జోరబడి యువతరాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. పాలకవర్గం పెద్దలు యీ దుస్థితికి అప్పుడప్పుడు విచారం ప్రకటించడం తప్ప, అంతకన్న తమకు బాధ్యత లేదను కుంటున్నారు. చివరకు పరిస్థితి పూర్తిగా అదుపు తప్పే పరిస్థితి వస్తుంది. ఇప్పటికే దాదాపు ఆ పరిణామం వచ్చేసింది. ముందెప్పుడో పశ్చాత్తాపం పడడం కన్న యిప్పటికైనా పాలకవర్గం తన కర్తవ్యాన్ని గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో యీ దిగజారుడును అరికట్టే చర్యలు తీసుకోవడం తమ భవిష్యత్తుకూ, దేశ భవిష్యత్తుకూ మంచిది.

ధన్యజీవి శ్రీ శొంఠి

శ్రీ శొంఠి రామమూర్తిగారు అస్తమించారంటే, కురువృద్ధులే, గురువృద్ధ బాంధవులో కొక్కరినే కాలం తన గర్భంలోకి తీసుకుంటున్నదనే విషణ్ణభావంతో ఆంధ్ర హృదయం బరువెక్కక తప్పదు. శ్రీ శొంఠి రాజకీయ నాయకులు కారు. కాని దేశసేవను రాజకీయ నాయకులకొక్కరే గుత్తకు తీసుకున్నారనుకోవడం హాస్యాస్పదం కదా! ఇరవై మంది కమ్యూనిస్టుల కంటె ఒక్క సాంకేతిక నిపుణుడు సంఘానికి ఎక్కువ ఉపకరిస్తాడని లెనిన్ వంటి కమ్యూనిస్టు ప్రవక్త అంగీకరించవలసి వచ్చింది. అలాగే ఎందరో ప్రముఖులు రాజకీయ నాయకులకంటె శొంఠి రామమూర్తిగారు ఆంధ్ర రాష్ట్రానికి ఎక్కువ సేవచేశారు. రాష్ట్రం ఆయనకెంతో రుణపడి ఉన్నదనడంలో అతిశయోక్తి లేదు.

ఐ.సి.ఎస్ లోకి వెళ్ళగలిగిన ప్రప్రథమ ఆంధ్రుడు శ్రీ శొంఠి; ఆయన మేధావ సాధారణత గురించి ఎన్నెన్నో కథలు ప్రచారంలో ఉండేవి. దాక్షిణాత్యుల పోటీకి తట్టుకుని, వారికన్న మిన్నగా ప్రతిభ చూపి ఐ. సి ఎస్ శాఖలో చోటు సాధించి అత్యున్నత పదవులను సాధించారు. బ్రిటిష్ వారి హయాములోనే చీఫ్ సెక్రటరీ పదవి నందుకున్న తొలిభారతీయుడాయన.

ఆయన విశిష్టత ఔన్నత్యం కేవలం ఆయన నిర్వహించిన పదవులనుబట్టి రాలేదు పరిపాలనాదక్షతలో అద్వితీయుడనిపించుకోవడంతో ఆయన తృప్తిపడలేదు. ఆయన దృష్టి నిర్మాణాత్మకమైన దృష్టి. ప్రజల సౌభాగ్యాన్ని పెంపొందించే పథకాలను ఎంతో ముందు దృష్టితో వేసి, వాటికి కార్యరూపం యిచ్చే వారు. ఆయన దూరదృష్టి కృషి ఫలితంవల్లనే మనకు తుంగభద్రా ప్రాజెక్టు అనేది ఏర్పడింది. విశాఖజిల్లాలో యివాళ అందరినీ ఆకర్షిస్తున్న "అరకులోయ" సెటిల్మెంటు కేవలం ఆయన సృష్టించి యిచ్చినది. జనవాసానికి పనికిరాని నిరర్థక అరణ్యం అనుకున్న అరకులోయ, వేలాది ప్రజలకు జీవనోపాధి కల్పించడమేకాక ఆర్థిక పుష్టినిస్తుందనీ ఎన్నో వంటలు పండించవచ్చనీ ముందు చూపుతో గ్రహించి చర్య తీసుకున్నది శ్రీ శొంఠి.

రామపాదసాగర్ ప్రాజెక్టు రాజకీయ నాయకులధర్మమా అని పురిటిలోనే సంధికొట్టి పోయినదిగాని, ఆ ప్రాజెక్టును ముమ్మందుగా ఊహించి పథకం తయారు చేసింది రామమూర్తిగారు. అమెరికన్ నిపుణులతో సంప్రదింపులు జరిపి, కావలసిన పెట్టుబడినీ, సాంకేతిక సహాయాన్నీ, అన్నింటినీ చేకూర్చిపెట్టారు. ఆ ప్రాజెక్టు క్రింద సాలుకు పదిలక్షల టన్నుల అదనపు ధాన్యం ఉత్పత్తి అయేది. 1948 లో రామమూర్తిగారు ప్రధాని నెహ్రూతో సంప్రదింపులు జరిపి ఆయన సమ్మతిని కూడా సాధించారు. ఐనా లాభంలేక పోయింది. ప్రాంతీయ దురభిమానాల సుడిగుండంలో ఆ ప్రాజెక్టు ఆలోచన కొట్టుకుపోయింది.

ఉమ్మడి మద్రాసు సెక్రటేరియట్ లో తొలి సారిగా ఆంధ్రులకు ఉద్యోగాలు కల్పించినది శ్రీ రామమూర్తి. అంతకు పూర్వం ఆంధ్రులకందులో ప్రవేశం లేదు. కేవలం దాక్షిణాత్యుల గుత్తలో ఉండేది. రామమూర్తిగారు అధికారంలోకి వచ్చాక, ఆ పద్ధతి మార్పించి, ఆంధ్రులకు కూడా న్యాయం జరగాలని పట్టుబట్టారు.

సంస్కారి, పరిపాలనాదక్షుడూ. విద్వాంసుడూ అయిన ఉత్తముడిని ఆంధ్ర రాష్ట్రం కోల్పోయింది. పరాయి ప్రభుత్వంలో కూడా ఆయన దేశభక్తుడుగానే ధైర్యంగా వ్యవహరించాడు. స్వాతంత్ర్యం తరువాత మాత్రం ఆయన ప్రతిభను పాలకవర్గం వినియోగించుకోలేక పోయింది. ధన్యజీవి రామమూర్తిగారు. ఎందుగా జీవించి దేనమార్గంలో దేశసేవ చేసిపూర్ణాయుష్షు అనుభవించి నిష్క్రమించారు. ఆయన ఆత్మకు శాంతి కలుగు గాక.

రాజకీయ పర్యావలోకనం

దక్షిణ వియత్నాం సైనిక ప్రభుత్వం

దక్షిణ వియత్నాంలో విప్లవం సాగించినవారాత్మత్యాగపరులైనవారలనుపాంచిన రాజకీయతంత్రజ్ఞులుకారు, అధ్యక్షుడు జెమ్ ప్రభుత్వం వలన దేశానికి అవసరమైన అభ్యుదయం కలుగక పోవడం వలన నిరాశచెందిన సైనిక నాయకులు కమ్యూనిస్టు బృందానికి చెందిన వియత్‌కాంగ్ సేనలు ఎప్పటికి అణగద్రొక్కబడక పోవడంవలన విమగుచెందిన ఇతర ఇదివని వాదని వియత్నాం సైనికాధికారులు చెయ్యిస్తినికొన్నారు దిన్ జెమ్ ప్రభుత్వ ప్రజల మీద జరిపిన అత్యాచారాల వలన అయిన ప్రభుత్వ మీద అందరకూ అసహ్యం పుట్టినది. అట్టి ప్రభుత్వం వలన ఏ పనీపాడ్యం కాదని సైనికాధికారులు కలుగ జేసికొనవలసి వచ్చినది.

విప్లవాన్ని పన్నుటు చాల తెలివిగా కేళారు కొనసాగడం అదుపుతగ్గా జరిపారు. పాధ్యమైనంతత్వరలో పాధ్యమైనంత తక్కువ రక్తపాతతో విప్లవాన్ని జరిపించారు, అలాగు జయప్రదంగా కొనసాగించడం మూలాన ప్రజల మన్ననలను పొందారు రాజకీయ ఖైదీలను వెంటనే విడిపించారు, బాధాకరమైన అడ్డంకులను తీసివేశారు. ప్రజలు పాలించడారు ఈ ఘనత అంతా విప్లవ నాయకులకు చెందవలసినదే, ప్రమాదకరమైన సమస్యాన్ని నైపుణ్యంతో నిర్వహించగలిగారు పూర్వపు ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన వ్యక్తులమీద ఏ మాత్రమూ పగ సాధించదలచుకొనక పోవడం కూడా ప్రశంసనీయం

ముందున్న పని

విప్లవం అయిపోయినది పదవ తరవు క్లిష్టతరం కూడా అయిపోయినట్లే. ఇక మీద దేశాన్ని పీడిస్తున్న సమస్యలను ఎదుర్కొనవలసి ఉన్నది ప్రస్తుతం సైనిక నాయకులు ఈ విషయంలోనే శ్రద్ధ వహిస్తున్నారు ప్రభుత్వం మారడంవలన సమస్యలు మారలేదు పూర్వపు సమస్యలే ఇప్పుడు ఉన్నవిను కాని ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆదరణను పొందివున్నదికనుక ఈ సమస్యా పరిష్కారం పూర్వంకన్న ఇప్పుడు సులభం కావచ్చు ఈ సమస్య లన్నిటిలో మ ప్రధానమైనది వియత్‌కాంగ్ దాడిదారులను ఎలాగు ఓడించడం అదేది ఈ సాయుధ భయంకర దాడులను పారద్రోలితే తప్ప దేశంలో శాంతి భద్రతలు చేకూరవు ఈ విషయం సైనికాధికారులకు బాగుగా తెలిసినదే. కాని వియత్‌కాంగ్ తిరుగుబాటు దారులను అణచి వెయ్యడం అనుకున్నంత సులభమైన పనికాదు.

దక్షిణ వియత్నాంలో సాయుధ విప్లవం జరిగి సుగోదిన్ జెమ్ ప్రభుత్వం పడిపోవడమూ. అతనూ అతని సోదరుడునూ ప్రాణాలు కోల్పోవడమూ అందరికీ తెలిసిన విషయమే. క్రొత్తగా యేర్పడ్డ సైనిక ప్రభుత్వం ప్రసుతం జనరల్ డాంగ్ వాన్ మిన్ నాయకత్వాన సాగుతున్నది ఈ క్రొత్త ప్రభుత్వం ప్రజల ఆదరణను పూర్తిగా పొందినట్లే కనపడుతున్నది. ప్రస్తుత ప్రభుత్వం దేశంలోని సమస్యలపట్ల అవలంబిస్తున్న వైఖరిని ఈ వ్యాసం వ్యక్తపరుస్తున్నది.

ముందు దేశ పరిపాలనకు అత్యవసరమైన ప్రభుత్వ పద్ధతులను నిర్వహించడానికి అనుకూలమైన అనువులు తయారవలసి ఉంటుంది అదేసమయంలో ప్రజల గౌరవాభిమానాలు ప్రభుత్వం సంపాదించుకోవలసి ఉంటుంది, వీటన్నిటికి వియత్‌కాంగ్ కమ్యూనిస్టులు విఘాతకర ప్రయత్నాలు చేస్తుంటారు వీళ్ళను అదుపులో పెట్టడానికి పాధారణ ప్రజల పౌర హక్కులను కొంత తగ్గించవలసి వస్తుంది. దిని మూలాన ప్రభుత్వ కార్యాలు కష్టతరం అవుతవి

విపరీతాత్మక వర్గం

ప్రస్తుత దక్షిణ వియత్నాంలో రాజకీయశక్తి అంతా వివధ రాజకీయ కేంద్రాన సైనికాధికారుల చేతులలోనే ఉన్నది ఇక కొన్ని నెలల పాటైనా వాళ్ళ చేతులలోనే ఉండవచ్చు. కాని పైవందిన కార్యాలను నిర్వహించడానికి కొందరు పౌరులసహాయాన్నికూడా తీసుకొంటున్నారు వారిలో ప్రధానుడు మాజీ ఉపాధ్యక్షుడైన వా తీర్ ఎడ్డ వయ సుగల సుగయన్ సుగర్ థో ఈయనకు సాధిక దేశీయప్రభుత్వాలలో 88 పర్యాయ అనుభవం ఉన్నది. ప్రధాన విభాగాలైన రక్షణ. భద్రత భోంట్టా మొదలయిన పనులు సైనికాధికారులు తమ చేతులలోనే ఉంచుకొన్నారు కాని మిగిలిన పనులు అనుభవంగల పూర్వపు ఉద్యోగులను చూడమన్నారు పైగా పెద్దల సభను ఒక వర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు.

ఈ పెద్దల సభలలో పలువిధములయిన సామాజిక మత విషయాలు, రాజకీయ వరాలకు చెందిన వాళ్ళున్నారు ఈ సభవారు దేశంలోని అంతరత బహిరంగ విధానాలను గురించి భవిష్యత్ రాజకీయాలను గురించి విప్లవ వర్గానికి చెందిన సైనికాధికారులకు సలహా

(మిగతా 8వ పేజీలో)

లేబర్ పార్టీ పాలనలో మేధావులకు సముచిత స్థానం

—విల్సన్ అభిభాషణ

బర్మింగ్‌హాం, ఇంగ్లాండ్, జనవరి20ఎ పి ప్రస్తుత పుకన్సర్వేటివ్ ప్రభుత్వం భూస్వాములకు, ధనిక వర్గ ప్రతినిధులకు ప్రాతినిధ్యం వహిస్తుందని బ్రిటిష్ లేబరుపార్టీ నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ ఇవాళ విమర్శించారు

"కొద్దిమందు చేతులలోనే పదవులు అధికారం వుండాలని వాంఛిస్తూ వారు పలువురకు ప్రవేశం లేకుండా చేస్తున్నారు" అని శ్రీ విల్సన్ పార్టి సమావేశంలో చెప్పారు.

"టోరీ సమాజంలో ధనిక స్వామిక మన సత్తాత్వం. పుట్టుక వందుకొనిన ఉన్నతి విశ్వాసాల విహారం చేస్తున్నాయి"

జరిపి. యావన్మందికీ పనిచేయటానికి సమానావకాశములుకల్పిస్తుంది ధనిక వర్గ బలానికంటె బుద్ధిజీవుల ప్రాధాన్యత అతిశయిస్తుంది, మతానికంటె చేతి పనులకు ఆధిక్యత కలుగుతుంది" అని శ్రీ విల్సన్ చెప్పారు.

నందికొట్కూర్ స్వర్ణకారుల సంఘ ఎన్నికలు

నందికొట్కూర్, జనవరి 20

ఇటీవల జరిగిన పట్టణ స్వర్ణకారుల సంఘ సర్వసభ్య సమావేశంలో సంఘ మాతన కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికైనారు, అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు బద్దుల రామచంద్రయ్య, ఆర్. స్వామాచారి, ప్రధాన వయోక్త కార్యదర్శులు శ్రీ కె. కృష్ణమూర్తి ఆచారి, సభ్యులు;- శ్రీ యుతులు జి. తిరుపతాచారి, టి. శ్రీరాములు, ఎస్. రామయ్య, జి కె మబ్బాయుడు, యం. వాసాయణాచారి, కె. పుల్లయ్యాచారి. సమావేశానికి రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ ఎస్, వీరాచారి అధ్యక్షత వహించారు.

బందరు రోటరీక్లబ్ సమావేశం

మచిలిపట్టణం, జనవరి 20

స్థానిక రోటరీక్లబ్, నేడు శ్రీ ఆర్. డి ఎల్. నరసింహమూర్తి అధ్యక్షతన సమావేశమైనది. శ్రీ నరసింహమూర్తి బిలాయ్ రూర్కెలా ఉక్కుకర్మాగారాలను, వాటి ఉత్పత్తిని గురించి ప్రసంగించారు. వారి ఉపన్యాసానంతరం డాక్యుమెంటరీలు ప్రదర్శించారు. శ్రీ వి. సాంబశివరావు వందన సమర్పణచేశారు

గుడివాడ లాయర్ల సంఘకార్యవర్గం

గుడివాడ, జనవరి 20

స్థానికలాయర్ల సర్వసభ్య సమావేశం శ్రీ ఎం. గౌరవతిరావు అధ్యక్షతనజరిపి నూతన సంవత్సరానికి శ్రీ మోటూరి వెంకటేశ్వరరావు అధ్యక్షులుగను, శ్రీ గురజాడనరసింహారావు కార్యదర్శిగను, శ్రీయుతులు జి వి అప్పారావు. శ్రీ గౌరవతిరావు; శ్రీ యు. విరభద్రరావు కార్యవర్గ సభ్యులుగను ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. కార్యవర్గి అంశాభిపదనలతో సభ ముగిసింది.

జగిత్యాల వద్ద ఆర్. టి. సి. బసుక్రింద పడి ఒకరి మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

జగిత్యాల జనవరి 20

ఈ నెల 18వ తేదీవాడు జగిత్యాల నుండి నిజామ్ ఆర్ టి సి బస్ క్రింద, యాభై సంవత్సరాలు వయస్కుడగల కోరట్ల గ్రామస్తుడు ఒకరుపడిపోయాడు నిజామాబాదుకు బస్సు వెడుతుండగా కోరట్లకు అర్ధమైలుదూరంలో జరిగిన ఈ సంఘటన కారణంగా అతడు వెంటనే మృతి చెందాడు పోస్టుమార్టం పరీక్షకై శవాన్ని జగిత్యాలకు తీసుకొనివచ్చారు. ఆరెసుచేసిన బస్సుడ్రైవరను తెయిలుపైన విడుదల చేశారు

సర్వరాయపేటలో అంతర్ కళాశాలల వక్తృత్వ పోటీలు

సర్వరాయపేట, జనవరి 20

సర్వోదయ దినోత్సవ వందర్భంగా ఈనెల 30వ అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారకంగా కళాశాలల విద్యార్థులకు వక్తృత్వపోటీలు జరపడానికిస్థానిక ఎస్.ఎస్.ఎన్. కళాశాల పాలకవర్గం నిశ్చయించింది. ఈపోటీలలో రాష్ట్ర వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునని కళాశాల కార్యదర్శి శ్రీ ఎస్. సుందరం తెలుపుతున్నారు. స్వాగతవిధి తరవున, పోటీలో పాల్గొనడానికి వచ్చే అభ్యర్థులకు, వసతి, భోజన, పొకర్యాలు కల్పించడంతోపాటు ఒక ప్రయాణపు మూడవతరగతి రైలు చార్జియిస్తారని ఆయన తెలియచేసారు.

వెంకటాపురంలో అరువుగా ఎరువుల సరఫరా

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, జనవరి 20

వ్యవసాయ విస్తరణ పథకం క్రింద సుమారు రూ 50 వేల కమ్మతుగల ఎరువులను, జిల్లాకు అధ్యక్షుడు, వెంకటాపురం జిల్లాకులో, ఎరువులు అరువుగా సరఫరా చేశారు.

అదే పథకం క్రింద సుమారు 8 వేల మామిడి మొక్కలను పంచిపెట్టారు.

సందికొట్కూర్ వర్తకసంఘ ఎన్నికలు

నందికొట్కూర్, జనవరి 20

ఇటీవల జరిగిన స్థానిక వర్తకసంఘ ఎన్నికలలో సంఘమాతన కార్యవర్గానికి యీ దిగువ వారు ఎన్నికైనారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు పట్నంచిన్నపరసింహయ్యశెట్టి ఇ వెంకటరత్నయ్యశెట్టి. ప్రధాన వయోక్త కార్యదర్శులు శ్రీ మాదిరాజు రామేశ్వరరావు శ్రీ కటకం కృష్ణయ్యశెట్టి కోశాధికారి శ్రీ టి రాఘవయ్యశెట్టి సభ్యులు శ్రీయుతులు వీరబొమ్మ రంగస్వామిశెట్టి అరవేటి తిమ్మయ్యశెట్టి.

పోలీసు సిబ్బందికి గృహనిర్మాణ పథకం

కేంద్ర సహాయాన్నికోరినటు అహమద్ అలీఖాన్ వెల్లడి

హైదరాబాద్ జనవరి 20 (పి టి ఐ)

రాష్ట్రంలోని పోలీసు కానిస్టేబుళ్ళు అందరికీ గృహాలు నిర్మించటానికి పథకం కటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశీలనలో వుందని రాష్ట్ర హోం శాఖమంత్రి మీర్ అహమద్ అలీఖాన్ ఇక్కడ పత్రికా విలేకరులకు ఇవ్వాళ్ళ చెప్పారు.

పదికోట్లు రూపాయలు వ్యయంతో రూపొందించే ఈ పథకాన్ని దశలవారీగా అమలు పరుస్తారని ఆయన చెప్పారు

ఈ పథకాన్ని అమలు పరచటానికి రాష్ట్ర ప్రభుత్వం రుణానికై కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది వర్తమాన సంవత్సరంలో రాష్ట్రంలోని పోలీసు కానిస్టేబుళ్ళ గృహముల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 30 లక్షల రూపాయలు రుణం మంజూరు చేసింది

గుంటూరు బాలానందం కేంద్రం వార్షికోత్సవాలు

గుంటూరు జనవరి 20

గుంటూరు బాలానంద కేంద్రపరిధిలో మిగిలిన వార్షికోత్సవ ఈ నెల 9 వ తేదీ నుండి 18 వ తేదీవరకూ జరిగాయి ఈ ఉత్సవాన్ని శ్రీ ఎస్ వి. ఎల్ నరసింహారావు పౌరోహిత్యం జిల్లా జడ్జి శ్రీ ఎ డి వి, రెడ్డి అధ్యక్షత వహించారు బాలానంద కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ శ్రీయుతులు లక్ష్మణాచార్య సూర్యనారాయణ శర్మ శ్రీ సర్వారావు రామకృష్ణమూర్తి పర్యవేక్షించారు. శ్రీ ఎ కె నరసారావు పాల్గొన్నారు. శ్రీ యుతులు మారుతి రామదాసు, పి. ఎల్. నరసింహం, ఎల్. ప్రసాదరావు. టి. టి. కృష్ణమూర్తి, అన్నంరాజు సత్యనారాయణరావు. యం. వెంకటేశ్వరు యం. ఎస్ సుందరరావు, కె ఆర్ నరసింహారావు తమతమ పాత్రలను సమర్థవంతంగా నిర్వహించారు

మరునాడు "శిశు విద్యాసరళాళాల ఆవశ్యకత." మాంటిస్సోరీ పద్ధతి ప్రత్యేకత అనే అంశంపై ప్రాంతీయ విద్యా శాఖాధికారి శ్రీ పి. ఆదినారాయణ అధ్యక్షతనజరిగింది శ్రీమతి పి. కోటీశ్వరమ్మ శ్రీ పి. వి ఎస్ ధన్ ప్రసంగించారు. సంఘ కార్యక్రమాలను ఉపాధ్యక్షుడు మూటేటి ముఖ్యాలు వివరించారు జాడిపేట, పట్టాభిపురం మాంటిస్సోరి బాలికలు నృత్య ప్రదర్శనచేసారు

"బాలల పాటరంగ ఆవశ్యకత" అనే విషయంపై 11 వ తేదీన జిల్లాకలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షతన ప్రసంగాలు జరిగాయి. శ్రీయుతులు ఇంద్యాల పాపయ్యశాస్త్రి, జూపూడి యజ్ఞనారాయణ ప్రసంగించారు

బాలకళా మందిరవిద్యార్థులకి పెద్దలు తోడ్పడాలని కార్యదర్శి శ్రీ వి.కె విశ్వేశ్వరరావు కోరారు. ఆ నాడు ప్రదర్శించిన నాటికలలో వి. శ్రీరామచంద్రమూర్తి ఎస్. శ్రీరామ్. ఎ లక్ష్మీ నరసింహం చక్కగా నటించారు

"బాలల సంఘం ఆవశ్యకత" పై 12 వ తేదీన శ్రీ కెప్రోలు పాపయ్య అధ్యక్షతన జరిగిన ప్రసంగాలలో శ్రీయుతులు బి.టి కోటీశ్వరరావు, రావూడి వెంకటమబ్బాయి. కె కె రాజు వెంకటరావు. తెల్లకుల కోటేశ్వరరావు. వెంకటరత్నం, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు (బాడీపేటశాఖ బాలురు "బూరెలమూకుడు" నాటిక ప్రదర్శించారు

18వ తేదీ వరకు శ్రీ సుబ్బయ్య చౌదరి అధ్యక్షత వహించారు. అతిథులకు శ్రీ మాధవపెద్దిరాధాకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. పంపునిధి, 500 రూపాయలు విరాళంగా ఇచ్చి శ్రీ సుబ్బయ్యచౌదరి రాజపోషకులుగా చేరారు

విశేష ప్రదర్శనాలలో పాల్గొన్న బాలబాలికలకు శ్రీమతి కె సుగుణ బహుమతులు పంచిపెట్టారు.

పది,మూడు సంవత్సరాల మధ్యగల బాలికలలో ఉత్తమ వర్తకి బహుమతి కుమారి వి. శారదకులభించింది పి. కళ్యాణశారద. ఎన్. మీరాబాయిలకు ద్వితీయ తృతీయ బహుమతులు లభించాయి. పది సంవత్సరాలలోపు బాలికలలో కుమారి పి వి. యల్ ప్రమీల ప్రథమ బహుమతి, కె పవిత్రద్వితీయ బహుమతి టి. శ్రీనివాస పద్మావతి తృతీయ బహుమతి లభించాయి పటులలో వి రామచంద్రమూర్తి (వాటికసవ్యాసం) టి. వి. సుబ్బారావు బూరెలమూకుడు) కూ ప్రథమ ద్వితీయ బహుమతులు లభించాయి. బాట్యాదారులు శ్రీ జయసూర్యానికి మాతనవస్త్రాలు బహూకరించి కార్యదర్శి శ్రీ కె కె విశ్వేశ్వరరావు సత్కరించారు

శ్రీ మాధవపెద్ది రాధాకృష్ణమూర్తి వందన సమర్పణ చేసారు.

జనవాణి

కామారెడ్డిపై ఆర్.టి.సి. శీతకన్ను

అయ్యా!

కామారెడ్డిలో బస్‌స్టాండ్ చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నది ఇక్కడకు హైదరాబాద్ మెదక్, నిజామాబాదు ఆదిలాబాద్ కరీంనగర్ మున్నగు జిల్లాల నుండివచ్చు 46 బస్సులు వచ్చిపోతూ వుంటాయి.

రైలుదిగి వెంటనే బస్సులపై వెళ్ళదలచిన ప్రయాణీకులు నిర్ణీత సమయమునకు రైల్వేస్టేషనుకు గంటల తరబడి ఆలస్యంగా బయలుదేరడంవల్ల వారు పడిగాపులు గాయవలసి వస్తూఉంది

ఎన్నియో బస్సుమార్గములకు కూడలి మైన కామారెడ్డిలో బస్సుడిపో లేకపోవడం శోచనీయమైన విషయం. బస్సుస్టాండువద్ద ప్రస్తుతం, ప్రయాణీకుల సౌకర్యార్థం, చిన్న పెద్దదైనా లేకపోవడం చాలా గర్హనీయం. ప్రయాణీకులు ఎండకు ఎండి. వానకు తడిసి, చలికి గడగడలుకుక పోవలసిందే మూత్రశాల. మరుగుదొడ్డిగూడా లేవు. కనుక ప్రయాణీకులు ముఖ్యముగా స్త్రీలు ఎలాటి బాధలకు గురి అవుతున్నారో మనం ఊహించుకోవచ్చు.

కనుక ఆర్ టి. సి. అధికారులు ప్రయాణీకుల యిబ్బందులను అరికట్టడానికి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఉన్నాము.

కామారెడ్డి పౌరులు

* * *

చిన్నతోకట ప్రజల ఇక్కట్లు

అయ్యా!

చిన్నతోకట గ్రామం మధ్యలో ఒక మరుగుదొడ్డి ఉన్నది. దానికి రైల్వేశాఖ వెళ్ళవేసి గట్టర్‌తో కలిపి వేయబడి ఉన్నది. పాత పని వారు గట్టర్ సమయానికి శుభ్రం చేయకపోవడం ఊరంతా దుర్గంధం వ్యాపించి ప్రజలు అనారోగ్యానికి గురి అయే పరిస్థితి ఏర్పడినది ఇళ్ళలో వసులకు వాడుకొన్న నీరంతా వీధులలో నిలిచి ఉంటున్నది. గత సంవత్సరం ఈ గ్రామంలో కలరాకూడా వ్యాపించినది. దీన్ని గురించి కంటోన్మెంట్ అధికారులకు ఎన్ని సార్లు విజ్ఞాపనలు పంపుకున్నా పెడచెవిని పెడుతున్నారు. ఇకనైనా ఈ విషయంలో శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాము.

ఎన్. ఆర్. సత్యనారాయణ,
చిన్నతోకట.

శ్రీ గోపాలరెడ్డికి గుంటూరులో సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

గుంటూరు జనవరి 20

శ్రీ పెనుబాడ గోపాలరెడ్డి గౌరవార్థం మ్యునిసిపాలిటీవారు సన్మాన సభ జరిపారు, మునిసిపల్ చైర్మన్ శ్రీ చేకూరిలుహామ మయ్య సన్మానపత్రాన్ని చదివారు.

కౌన్సిలర్లు అవసరమైతే అధికంగా పన్నులు వేసే అయినాసరే, నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయాలని ఈ పన్నులు వేసే విషయంలో ఏమాత్రం వెనుకంజవేసేదిలా. ప్రజల సౌకర్యాలకు అంతరాయం గల్గించివిప్లేనని అన్నారు

నగరంలోని సాంస్కృతిక కార్యకలాపాలను పాల్గొనేవారి సౌకర్యార్థం, మ్యునిసిపాలిట

కంటోన్మెంటుకు ప్రభుత్వ పరిహారం

ఒప్పందాన్ని కొనసాగించాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్ జనవరి 19

1948లోజరిగిన "రెడిషన్" "ఒప్పందం వలనా కలిగిన పరిణామాలతో కంటోన్మెంట్ బోర్డుకు చెందిన బడ్జెట్ సరిగా చదవగా లేక సికింద్రాబాద్ నగరంలోని దత్తత ప్రాంతాన్ని కంటోన్మెంట్ బోర్డుకు వప్పగించే విషయాన్ని పునఃపరిశీలించాలని అనవసరమైన చర్య తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వ పైన తీర్మానం తీసుకురావలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ జి యం అంజయ్య (సోషలిస్టు ప్రముఖుడు) పతిపాదించిన తీర్మానం ఈ నెల 17వ జరిగిన కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో పరిశీలనకు వచ్చింది.

ఈ తీర్మానాన్ని బోర్డుఉపాధ్యక్షుడు శ్రీయం రామచందర్ శ్రీ బి. హీరాలాల్, శ్రీ పి. ఆర్. రాజలింగం బలపర్చారు. శ్రీ జి యం అంజయ్య తీర్మానాన్ని సమావేశానికి అందజేస్తూ 1948 లో పై ఒప్పందం జరిగిన తర్వాత అంతవరకు కంటోన్మెంటుకు ముడుతున్న తగ్గాకారీ శ్రాంతు నిలుపుదల అయినట్టు తెలియజేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు సంబంధించిన లోటు బడ్జెట్ను భరించడానికి పాటి విభాగం ప్రభుత్వ అంగీకరించి వాస్తవంగా బడ్జెట్ లోటు బడ్డ మొత్తాన్ని 1950 వరకు బోర్డుకు ముట్ట చెప్పిందన్నారాయన సికింద్రాబాదు నగరానికి దత్తమై వున్న ప్రాంతంలో కంటోన్మెంట్ బోర్డుకు చెందిన రెండు లక్షల 60 వేల రూపాయలు నిలువచేయు భవనాలను రాష్ట్ర ప్రభుత్వానికి స్వాధీనంచేయడానికి అంగీకరించడంకూడ జరిగినట్టు శ్రీ అంజయ్య పేర్కొంటూ వీటికి పూర్వ హైదరాబాదు ప్రభుత్వం నుండి పరిహారం పొందవచ్చు వచ్చారు. ఈ భవనాల విలువ పాతికగురెట్లు పెరిగినప్పటికీ గతంలో జరిగిన ఒప్పందం అమలు జరుగలేదని శ్రీ అంజయ్య చెప్పారు

లోటుబడ్జెట్ కారణంగా కంటోన్మెంట్ బోర్డు తన అధీన ప్రాంతంలోని ప్రజలకు అతిసంతృప్తిగా సేవ చేయలేక పోతున్నదన్నారు

లెఫ్టినెంట్ కర్నల్ ఆల్ఫ్రెడ్ శ్రీయుతులు బి దేవరాజన్ పి ఆర్ రాజలింగం. హీరాలాల్, రామచందర్ తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించారు. తీర్మానాన్ని సమావేశ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

కోట్లాదిమందిభారతీయులను చైతన్యపూరితులను చేసిన మహోద్విగ్నమైన కంఠం- నేతాజీ సుభాస్ చంద్రబోస్ 1948 జూన్ 26న టోకియో రేడియో ద్వారా చేసిన ప్రసంగాన్ని నేడు పత్రికా విలేకరులు ఇక్కడ విన్నారు

జపాన్ విదేశాంగశాఖ నేతాజీప్రసంగాన్ని రికార్డుచేసింది నేతాజీ పరిశోధనామండలి ఈరికార్డును సంపాదించింది. ఈరికార్డుతోపాటు నేతాజీ 1948జూన్ 28వ తేదీన టోకియోలో చేసినప్రసంగం రికార్డును కూడా నేడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు బహూకరించడం జరిగింది

"తూర్పు ఆసియాలోని భారతీయుల ముద్దేశించి మాట్లాడుతున్నది సుభాస్ చంద్రబోస్" అంటూ ఆయనతన ప్రసంగాన్ని ప్రారంభించారు బహిరంగంగా బయటికివచ్చి కన్పించిన తరువాత తూర్పు ఆసియాలోని భారతీయులు తమకిచ్చిన స్వాగతానికి ఆయన తమ కృతజ్ఞత తెలియజేశారు.

"నేనెప్పుడూ అశాంతివాదినే. భారతీయ ప్రజలనుండిఅభిచినదానికంటేఅధికంగా నే నిహోయంలభించింది. మిమ్మల్ని అందరినీ చూచుకొని నేను గర్విస్తున్నాను"- అన్నారు నేతాజీ

భారతదేశానికి వెలుపలఉన్న భారతీయులంతా నేటి క్లిష్ట పరిస్థితిలో తమ బాధ్యతలను నిర్వర్తించినట్లయితే దేశం స్వాతంత్ర్యం సంపాదించడం కల్ల అని ఆయనఅన్నారు ముందు మన ధర్మాన్ని మనం నిర్వర్తిస్తే ఇతరులను అడగవచ్చు

సాయుధశక్తి వెదుర్కోవడానికి శాసనోల్లంఘనం విప్లవకరతరయోధ్యాత చర్యలవల్ల ప్రయోజనం ఉండదని నేతాజీ అన్నారు.

మన జాతి యోధ్యమ చరిత్రను ఇతర దేశాల జాతియోధ్యమాల చరిత్రతో పోల్చి చూసే శక్తిని శక్తితో ఎదిరించడానికి కావలసినబలం, వ్యవస్థ మనకు లేకపోవడమే ప్రధాన లోపంగా కన్పించగలదని ఆయన అన్నారు

నేతాజీకినబంధించినసమాచారాన్ని, వస్తువులను ఈ పరిశోధనా మండలి సేకరిస్తున్నది

ఈ మండలి ఆధ్వర్యాన బొంబాయిలో ఫిబ్రవరి 7 నుండి 10 రోజులపాటు నేతాజీ చిత్రాల ప్రదర్శన మొకటి జరుగుతున్నది.

జనవరి 23వ జరగనున్న నేతాజీ 68 వ జయంత్యుత్సవం సందర్భంలో 1920 నుండి 42 వరకు భారత స్వాతంత్ర్యోద్యమం, 1912 నుండి 1932 వరకు నేతాజీ లేఖలు - ఈరెండు పుస్తకాలను మండలి ప్రచురిస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో మరి 24 అగ్ని మాపక కేంద్రాలు

కలకత్తా, జనవరి 19

పశ్చిమ బెంగాల్‌లో మరి 24 అగ్ని మాపక కేంద్రాలను స్థాపించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి పి సి. సేన్ నేడు రేడియోలో ప్రకటిస్తూ తెలిపారు.

ఢాకా అల్లర్లకు బాధితులకు పునరావాసం

కలకత్తా, జనవరి 19 (పి టి ఐ)

ఢాకాలో ఇటీవలి అల్లర్లకు పలితంగా నిరాశ్రయులైన సుమారు 60వేలమంది మైనారిటీవర్గాల ప్రజలకు సహాయక శిబిరాలలో పునరావాసం కల్పించినట్లు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి నేడు అందిన వార్తలు పేర్కొంటున్నాయి

ఈ పండింటిలో ఒక శిబిరాన్ని తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నిర్వహిస్తున్నది తక్కిన ఆరు శిబిరాలను మైనారిటీ వర్గాల సంస్థలు నిర్వహిస్తున్నాయి

ఢాకాలో చలి తీవ్రంగా ఉన్నందున ఉన్నిదుస్తులు, కంబళ్ళు, వైద్యసరఫరాలు శిబిరాలకు అవసరంగా ఉన్నవని ఆ వార్తలు పేర్కొంటున్నాయి

ప్రభుత్వం నిర్వహించే శిబిరానికి మాత్రం రెడ్ క్రాస్ సంస్థద్వారా పాలసరఫరా జరుగుతున్నదట.

పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలకు భద్రత

న్యాయమంత్రి ప్రకటన

కరాచీ, జనవరి 19 (పి టి ఐ.)

పాకిస్తాన్‌లో మైనారిటీవర్గాల ప్రాణాలకు ఆస్తిపాస్తులకు ప్రభుత్వం సంపూర్ణ రక్షణ సమకూర్చగలదని పాక్ న్యాయ, సమాచారశాఖల మంత్రి శ్రీ గులామ్ నబీమీనన్ అన్నారు.

వాలెంతినా తెరెష్కోవా ఘనా పర్యటన

మాస్కో, జనవరి 19

తొలిపారిగా రోదసీయాత్ర చేసిన సోవియెట్ మహిళ వాలెంతినా తెరెష్కోవా నేడు ఆక్రాకు బయలుదేరి వెళ్ళారు ఆమె కొద్దిరోజులు ఘనాలో పర్యటిస్తారు.

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీలోని కుడి ఎడమ వర్గాల మధ్య సత్యాగ్రహ సమస్యపై రాజీ

హైదరాబాద్, జనవరి 19 (పి. యస్. యస్.)

జనవరి 22, 24 తేదీలలో ఇక్కడ జరుగనున్న ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ కార్యవర్గంలో అదనపు శిస్తు చట్టం రద్దు, భూమిలేనివారికి బంజరు భూముల పంపిణీ అత్యర్థనలకే అధిక ప్రాధాన్యం ఇచ్చే సూచనలున్నాయి.

కమ్యూనిస్టుపార్టీలోని కుడి ఎడమ వర్గాల మధ్య అఖిలభారత స్థాయిలో రాజీ ఏర్పడిన తరువాత రాష్ట్ర పార్టీ కార్యవర్గం సమావేశ మవుతున్నది అందుకే సమావేశం చాలా ప్రశాంతంగా జరుగవచ్చు కమ్యూనిస్టుపార్టీలోని జాతీయవాదులకు లైన శ్రీ పి. సుందరయ్య, శ్రీ టి నాగిరెడ్డి, పార్టీలోని మితవాదవర్గానికి చెందినవారిని కాంగ్రెసు అనుకూలవైఖరి అవలంబిస్తున్నారనివిమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి జారీచేసిన నోటీసుపై శ్రీ బద్దం ఎల్లారెడ్డి శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి శ్రీ టి నాగిరెడ్డివంటి జాతీయ నాయకులే వంతకాలుచేశారు ఫిబ్రవరి 8 నుండి జాతీయ కోటివ్రతపరాధం ఆందోళనప్రారంభించడానికి అతివాదవర్గం వారికి ఎట్టి అవరోధం లేకుండా పోయింది అతివాదులు అవలు ఇట్టి అవకాశంకోసమే ఇన్నాళ్ళుగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమం బలపడటానికి కామన్న ఉద్యమం చక్కగా తోడ్పడగలదని వారు చెప్పుకుంటున్నారు

రాష్ట్రంలో ప్రారంభం కామన్న సత్యాగ్రహం గురించి ముఖ్యమంత్రి అన్నమాటలు, పార్టి వాయకులు, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యలవంటి వ్యక్తులు కలిసి ముఖ్యమంత్రి పదవంగంపై చేసిన ప్రకటన కార్యవర్గపక్షుల పరిశీలనకు వస్తుంది.

కామన్నసత్యాగ్రహ నిర్ణయాలకు వ్యతిరేకంగా బయట ఆందోళనలు సాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ముఖ్యమంత్రి అంటున్నారు. ప్రజాస్వామ్యమంటే ఉద్యమాలకు స్వస్తి చెప్పడంకాదని పార్టి వాయకులు చెపుతున్నారు

ఉద్యమం విషయంలో కొంతెం నెమ్మదినడక నడవడం మంచిదని మితవాద వర్గంవారు సూచిస్తున్నారు.

అతివాదులేమో బలాబలాలు తేల్చుకోవాలంటున్నారు పంచాయతి,మునిసిపల్ ఎన్నికలలో జయాపజయాలు సత్యాగ్రహోద్యమంపై ఆధారపడిఉండగలవని వారు అభిప్రాయపడుతున్నారు

ఏమైనా రాష్ట్ర కమ్యూనిస్టుపార్టిలోని రెండు వర్గాలు సత్యాగ్రహ నిర్ణయానికి మాత్రం కట్టుబడివుంటాయి

మితవాదులలో కొందరు "అఖిలపక్ష కార్యావరణ వేదిక" సమావేశానికి హాజరైతే శ్రీ మఖ్దూంమొహియుద్దీన్ పత్రికావారు ముఖ్యమంత్రికి పంపిననోటీసు పైన సంతకం చేసారు

కాపనపరిధిలో తమ బలాన్ని పెంచుకోవడానికి ముందు పంచాయతి సమితులు, జిల్లాపరిషత్తులను స్వాధీనపరచుకోవడం అవసరం కాబట్టి అందుకొరకు పథకాన్ని కార్యవర్గంలో సిద్ధంచేసే సూచనలున్నాయి.

301సభ్యులు గల రాష్ట్రఅసెంబ్లీలో కమ్యూనిస్టుల సంఖ్య 57.

సత్యాగ్రహంతో పాటు ఏ పి టి. యు సి. ఆధ్వర్యాన కార్మికులనుకూడా ఆందోళనకు అనుకూలంగా తయారు చేయడానికి పన్నాగాలు జరుగుతున్నాయి.

ఫిబ్రవరి మొదటివారంలో శ్రీ డాంగే ఇక్కడికి వస్తారు పట్టణప్రాంతాలలో జీవన వ్యయం పెరుగుదలకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించే విషయం ఏ.పి.టి యు సి కార్యవర్గంలో చర్చ జరుగుతుంది

ముఖ్యమంత్రి శ్రీ యస. సంజీవరెడ్డి ముఖ్యంగా ఈ సమస్యను పురస్కరించుకుని పాగిడి. పారిభాషిక పదజాలం విషయంలో ప్రామాణికతను సాధించడం అత్యంతఅవసరమేనని అటూ శ్రీ తెన్నేటి గోపాలరెడ్డి వివిధ మండలాలలో ఉపయోగించే భాషా విధానాలు కూడా తెలుగుభాషకు ఒక వింత సోయగాన్ని అందరాన్ని చేకూరుస్తాయని వ్యాఖ్యానించారు ప్రామాణికమైన పరిభాషలాన్ని రూపొందింప చేయడానికి, వ్యక్తులవారు రేడియోవారు, తదితర ప్రచార సాధన సంస్థలకు చెందినవారు ఒక విషయమును పర్యాటుచేసి ఈ విషయాన్ని చర్చించడం సముచితంగా ఉండగలదని ఆయన సూచించారు.

శ్రీ శివశంకరశాస్త్రి శ్రీ కె వి గోపాలస్వామి శ్రీ తిరుగు సీతాపతి శ్రీ తెప్పలపల్లి కృష్ణశాస్త్రి తదితర ప్రముఖ రచయితలూ సాహిత్య వేత్తలు ఈ విషయంలో కొన్ని ఉత్తమ సూచనలు చేశారు

కుమారి ఇందిర ప్రముఖ అతిథులకు పుష్పగుచ్ఛాలు సమర్పించినది

యు.పి., మధ్యప్రదేశ్, ఆదర్శాన్ని అనుసరించి అదనపు శిస్తుచట్టం ఉపసంహరించాలి

రాష్ట్రప్రభుత్వానికి తెన్నేటి విజ్ఞప్తి

వరంగలు జనవరి 19

ప్రజల అభిమతానికి అనుగుణంగా అదనపుశిస్తు చట్టాన్ని రద్దుచేసి ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు చూపిన ఆదర్శాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుసరిస్తే సముచితంగా ఉండగలదని అఖిలపక్ష కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ఇక్కడి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేసారు

ఫిబ్రవరి 3వ తేదీనుండి అదనపు శిస్తు చట్టాని వ్యతిరేకంగా సత్యాగ్రహోద్యమ ప్రారంభం చాలని అఖిలపక్ష కార్యాచరణ సమితి ఇటీవల హైదరాబాద్‌లో నిర్ణయం గైకొన్న తరువాత, తొలిపారిగా, బహిరంగ సభలో ఉపన్యసిస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం పైవిధంగా విజ్ఞప్తి చేసారు అసలే ప్రతుకుభారాన్ని మోయలేకుండాఉన్న ఈ పన్నెండారు రైతులకు, ఈ అదనపు శిస్తుచట్టం గోరుచుట్టుపై రోకటి పోటువంటిదని ఆయన అన్నారు

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య శ్రీ వై. వి. కృష్ణారావు మొదలైనవారు సభలో ప్రసంగించారు

కాశ్మీర్ ప్రభుత్వంలో మార్పులు కొని వచ్చే ఉద్దేశం లేదు

ఢిల్లి చర్చలపై అధికార స్పష్టీకరణ

న్యూఢిల్లి, జనవరి 19 (పిటిఐ)

కాశ్మీర్ వాయకులతో కేంద్ర ప్రభుత్వము ప్రస్తుతం జరుపుతున్న చర్చలలో రాష్ట్రంలో సమర్థవంతమైన పరిపాలన ఏర్పాటుచేయడంలోవడంలో వారికి తోడ్పడడానికి యత్నించడమే కాని అక్కడ మార్పులుకొనిరావాలని కేంద్రంకోరడం లేదు

కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాతో కాశ్మీర్ వాయకులు నేడుఇక్కడ మరొకసారి చర్చలుజరిపిన అనంతర పైవిషయం అధికారికంగా తెలిసింది.

ప్రస్తుతం జరుగుతున్న చర్చలు కాశ్మీర్ వాయకుల విజ్ఞప్తి పర్యాప్తమైనవే కాని కేంద్రప్రభుత్వం సూచించలేదన్న మరొక ముఖ్యవిషయంకూడా నేడు వెల్లడైంది.

నేడు వివిధ స్థాయిలలో సాగిన చర్చలు పూర్తికాలేదు మంగళవారం వాటికి చర్చలు పూర్తి కాగలవని భావిస్తున్నారు

ఉప రాష్ట్రపతితో కరణ్‌సింగ్ సమావేశం

జమ్మూ-కాశ్మీర్ పదవరియావత్ డాక్టర్ కరణ్‌సింగ్ రాష్ట్ర మాజీ ప్రధాని బక్షీగులామ్‌మహమ్మద్ ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌తో విడివిడిగా సమావేశమైనారు.

ఆ తర్వాత, బక్షీగులామ్ మహమ్మద్ మాజీమంత్రి శ్రీ జి.యం పాండిత్ హోంమంత్రి శ్రీ నందాను కలుసుకొన్నారు. మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశం అపహరణతో రాష్ట్ర పరిస్థితులలో తాజాగా జరిగిన మార్పులగురించి వారు తమ అభిప్రాయాలను హోమ్ మంత్రికి తెలియజేసారు.

ఎ.యస్. రామన్‌కు ప్రెస్‌గిల్డ్ సన్మానం

హైదరాబాద్ జనవరి 19

స్థానిక ప్రెస్‌రిపోర్టర్ గిల్డ్ వారు నేటి సాయంత్రం ఇల్లస్ట్రేటెడ్ విక్లీ పత్రిక ఎడిటర్ శ్రీ ఎ ఎస్ రామన్‌ను మైసూర్ కేఫ్‌లో సన్మానించారు. శ్రీ రామన్ సభలో మాటాడుతూ, ఆంధ్రదేశంలో జర్నలిజం అభివృద్ధిచెందడానికి ఇప్పటికీకూడా అవకాశం ఉన్నదని, దేశభాషలలో జర్నలిజం ఉన్నత ప్రమాణాలు స్థాపించాలని ఉద్యోగిలారు.

గనులలో భద్రతపై బ్రిటన్‌లో భారతీయ ఉద్యోగుల పరిశీలన

లండన్, జనవరి 19

వాయవ్య ఇంగ్లండ్ బక్స్‌టన్‌లోని గని భద్రతా పరిశోధనాలయమును భారతీయ గనుల ఇన్‌స్పెక్టర్లు వలుగురు జనవరి 15 వ సందర్శించారు. వారికోసం ప్రత్యేకంగా ఒక ప్రదర్శనను పరిశోధనాలయం అధికారులు నిర్వహించారు

భారతీయ అధికారుల పేర్లు శ్రీ ఎస్. సిన్హా, ఎస్ శంకరన్, ఎన్ మిశ్రా ఎమ్ మహతో, ఈ నలుగురు కొలంబో ప్రణాళిక సౌకర్యంతో బ్రిటన్‌లో ఆరు నెలలు శిక్షణ పొందుతున్నారు గనులమా, పరిశోధనాకేంద్రములనూ, గనులలో భద్రతా పరికరములను తయారుచేసే సంస్థలనూ చూస్తున్నారు మార్చిలో భారత దేశానికి తిరిగి వస్తారు

టూమిలోపల వాడేముందు మండుండు సామాన్యకు అరిపే రకరకాల పరికరములనూ బక్స్‌టన్ పరిశోధనాలయంలో చూచినారు. ప్రత్యేకంగా పేర్కొనతగినది అగ్నిపరిశోధన విభాగము. నిప్పుకణాలకుండా ఉండడానికికలపను "కుంగు" చేసే పద్ధతులను భారతీయులు చూచారు మంటల వ్యాప్తికి దోహదపడే అంశముల పరిశీలన పద్ధతిని తెలుసుకున్నారు.

శ్రీ సిన్హా ఇట్లా చెప్పినారు "ఇక్కడి పరిశోధనాలయాలు బ్రిటన్‌లోని గనుల తత్వానికి పరిశ్రమకు మాత్రమే కాక ప్రపంచమ తటికీఉపయోగపడుతుంది ఈ పరిశోధనాలయములో ఇకముందు కొన్ని పైట్టే కొత్త అంశములను మాకు కూడా తెలియజేస్తూండవలసినదిగా మేము కోరినాము"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు చిట్ టెండరు నోటీసు

గుంటూరులోని గవర్నమెంటు పాలిటెక్నిక్ నిమిత్తము ప్రధాన భవనముయొక్క క్రింద అంతస్థు(గ్రౌండుఫ్లోరు)ను నిర్మించు పనికిగాను సీలువేసిన టెండర్లు యస్. యస్. ఫారములో, శ్రీ విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే (5) క్లాసు కంట్రాక్టర్లనుండి విజయవాడలోని వారి ఆఫీసులో ది. 20-2-1964 తేదీ సాయంత్రము గం 4-00ల వరకూ తీసుకొనబడును.

(1) ప్రదానధరావతు—రు 6,500/—
(2) అదనపు దరావతు—రు 6,500/—

తిరిగి రాక[illegible] బిడ్డు—రు 20 40 నుపై

కేవ[illegible]వారికు ఆఖరు తేది 10.2-1964.

(సం) యస్. సుబ్బారావు,
సూపరింటెండింగు ఇంజనీరు
విజయవాడ సర్కిలు

చౌకడిపోలను మూసివేయాలని కార్పొరేషన్‌కు సివిల్ సప్లైస్ శాఖ ఆదేశం

హైదరాబాద్, జనవరి 19 (ఎ. యస్. యస్)

జంటనగరాలలో కార్పొరేషన్ నిర్వహించే చౌకడిపోలన్నిటిని మూసివేయవలసినదిగా రాష్ట్ర సివిల్ సప్లైస్ అధికారులు నగరకార్పొరేషన్‌ను ఆదేశిస్తూ లేఖ వ్రాసారు.

ఈ లేఖపై కార్పొరేషన్ పరిపాలనాధికారి వ్యాఖ్యానిస్తూ, చౌకడిపోలను మూసివేయ వలసినదిగా కార్పొరేషన్‌ను ఆదేశించడానికి సివిల్ సప్లయిస్ శాఖకు అధికారం లేదని అన్నారు సివిల్ సప్లైస్ అధికారులు బియ్యం, చక్కెర, గోధుమలు మొదలైన వస్తువులను పరఫరా చేయజాలని పక్షంలో ఆ సంగతి తెలియపరచ వచ్చునని ఆ ప్రతినిధి అన్నారు

కార్పొరేషన్ పర్చేసు సమావేశంలో కొందరు సభ్యులు ఈ సమస్యను ప్రస్తావించగలరని భావిస్తున్నారు.

కాశ్మీర్ గ్రామంపై పాకిస్తానీ సాయుధ ముఠా దాడి

భారతీయుని మృతి

జమ్మూ, జనవరి 19 (పి టి.ఐ)

పాకిస్తానీయులు ఈ నెల 17వ తేదీ కాల్పుల యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించి దేవాగ్రామంపై దాడిజరిపి ఇద్దరు భారతీయులను హత్యచేసారు.

20 మంది పాకిస్తానీలు పాయుధులై వచ్చి 20 పశువులను, ఒక ఒంటెను అపహరించి తోలుకువెళ్ళారు. గత రెండు నెలలలో ఈలాంటి దాడిజరగడానికిది నాలుగవ పర్యాయం.

లోగడ జరిగిన దాడులలో నలుగురు భారతీయులు మరణించారు.

మ్యునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

టెండరు నోటీసు

దిగువ తెలిపిన పనులకు మ్యునిసిపల్ కార్పొరేషన్ రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నుంచి సీలు వేసిన టెండర్లు ఆహ్వానిస్తున్నారు. టెండర్లు దిగువ సంతకం చేసిన వారికి కమిషనరు వారి పేరుమీద 28-1-64 తేదీన మధ్యాహ్నం 3 గంటలలోగా అందాలి అవి అదే రోజున మధ్యాహ్నం 4 గంటలకు తెరువబడుతాయి

టెండర్లు చక్కగా శుభ్రంగా తెలిపేటట్లు వ్రాయాలి. అన్నిటికన్నా తక్కువ టెండర్ నే తీసుకోవాలన్న నియమం మ్యునిసిపల్ కమిషనరు వారికి లేదు. టెండరు షెడ్యూలును మ్యునిసిపల్ కార్పొరేషన్ ప్రెజరి విభాగం నుంచి పొందవచ్చును.

వ నెం.	పని పేరు	అంచనా మొత్తం	2 1/2 శాతం ధరావతు	పని పూర్తి చేయుటకు కాలపరిమితి
1.	కుటయార్ గార్ హుస్సేన్‌లో మురికిపేటల నిర్మూలన పథకం క్రింద కాలనీ, డబ్బు సి లతో నివాస గృహాల నిర్మాణం గ్రూపు 1 మరియు 2.	38 840/-	971/-	6 నెలలు
2	చందన్‌వాడి గోపాలహాల్‌లో పాతాడు రాతితో రాతిని పరచిచదును చేయుట	3,690/-	98/-	1 నెల
3	లోధిఖాన్ ఖడ్కీలో కమ్యూనిటీహాలు నిర్మాణం.	36,250/-	907/-	3 నెలలు

రాయ్ షంషీర్ బహాదుర్
సిటి ఇంజనీర్. ఎమ్ ఎ. హెచ్.

ధాకా అల్లర్లపై పార్లమెంటు సంతాపం

న్యూఢిల్లి, జనవరి 19 (పిటిఐ)

ధాకా అల్లర్లలో మృతులైన వారికి పార్లమెంటు సంతాపం ప్రకటించింది. ఈ అల్లర్లలో మృతులైన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది.

ఆంధ్రపంచాయతి బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర

న్యూఢిల్లి, జనవరి 19 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల 1963 బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది.

భీమాసహకార సంస్థలనిర్వహణ పటిష్ఠం చేయడానికి చర్యలు

న్యూఢిల్లి, జనవరి 19 (యు ఎన్.ఐ)

సాధారణ భీమా సహకార సంస్థల నిర్వహణ వ్యవహారాలను పరిశీలించి వాటి భవిష్యదభివృద్ధికి సంబంధించిన సృజనాత్మక సూచనలను చేయడానికై ఒక అధ్యయన బృందాన్ని కేంద్ర సమాజాభివృద్ధి సహకారశాఖల మంత్రాలయం ఏర్పాటుచేసింది

మహారాష్ట్ర సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ ఎల్. ఎన్. బొంగిర్వార్ ఈ బృందానికి నాయకత్వం వహిస్తారు వీరు మూడు నెలలలోగా తమ నివేదిక ప్రభుత్వానికి అందచేస్తారు.

సాధారణ భీమా రంగంలోని సహకార సంస్థ నిర్వహణ వ్యవహారాలను ఈ బృందం పరిశీలించి ఈ సంస్థ పుష్టీకరణగా అభివృద్ధి చెందేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి సిఫారసు చేస్తారు.

పారిభాషిక పదజాలంలో ప్రామాణికత

రచయితల గోష్ఠిలో శ్రీ గోపాలరెడ్డి ప్రభృతుల సూచనలు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 19

నేటి సాయంత్రం. ఇక్కడ. ప్రెస్‌క్లబ్ అధ్వర్యాన ఏర్పాటు చేసిన రచయితల గోష్ఠిలో పలువురు ప్రముఖ సాహిత్య వేత్తలు పాల్గొని, ఈ నాడు తెలుగురచయితలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను గురించి చర్చించారు.

రచయితల గోష్ఠికి కేంద్రప్రభుత్వ మాజీ సమాచార, ప్రసార, శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అధ్యక్షులు శ్రీ తెఱవాడ గోపాలరెడ్డి అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు తల్లావరపుల శివశంకరశాస్త్రి, దేవులపల్లి కృష్ణశాస్త్రి పోరి నరసింహశాస్త్రి కె వి గోపాలస్వామి నాయుడు దేవులపల్లి రామానుజరావు గిడుగు సీతాపతి పైడిపాటి మల్లిరామశాస్త్రి, తుమ్మల వెంకటరామయ్య, రజనీకాంతరావు, మొదలగు సాహిత్యవేత్తలు గోష్ఠికిహాజరై చర్చలో పాల్గొన్నారు

ప్రెస్‌కి కార్యదర్శి శ్రీ జి యస్ వరదాచారి గోష్ఠికి విచ్చేసిన సభ్యులకు స్వాగతం చెప్పారు. తెలుగు పత్రికలలో రేడియోలో ఇతర ప్రభుత్వ వ్యవహారాలలో, ఉపయోగిస్తున్న పారిభాషిక పదజాలంలో ఒక సమస్యయాన్ని ప్రామాణికతను సాధించవలసిన అవసరాన్ని శ్రీ వరదాచారి తమ స్వాగతోపన్యాసంలో సూచించగా గోష్ఠి పరిశీలకు కువెళ్లింది. పారిభాషిక పదజాలం విషయంలో ప్రామాణికతను సాధించడం అత్యంతఅవసరమేనని అటూ శ్రీ తెఱవాడ గోపాలరెడ్డి వివిధ మండలాలలో ఉపయోగించే భాషా విధానాలు కూడా తెలుగుభాషకు ఒక వింత సోయగాన్ని అందరాన్ని చేకూరుస్తాయని వ్యాఖ్యానించారు ప్రామాణికమైన పరిభాషలాన్ని రూపొందింప చేయడానికి,

పెకింగ్‌కు ఫ్రెంచి పార్లమెంటు ప్రతినిధివర్గం రాక

ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల పునరుద్ధరణకై యత్నం

పెకింగ్ జనవరి 19

చైనా, ఫ్రాన్స్ ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను పునరుద్ధరించేందుకు ఆశించినందే నిమిత్త ఫ్రెంచి పార్లమెంటు ప్రతినిధులు ఆరుగురు నేడు పెకింగ్ చేరుకున్నారు.

గత నవంబర్‌లో చీనా చైనా ప్రభుత్వము పర్యటనకై ఆహ్వానించింది. ఇది ఇజ్రాయేలుగా చైనాతో ఫ్రాన్స్ దౌత్య సంబంధాలను పునరుద్ధరించ దలచినట్టు ప్రకటించుటలో భాగంగా ఈ పర్యటన ఏర్పాటు చేయబడింది. చైనాలో పర్యటించి ఆ పరిస్థితులను అధ్యయనం చేయనున్నట్టు వారు తెలియ చేశారు.

చైనా సాంస్కృతిక సంబంధాల పరిషత్ అధ్యక్షుడు చాంగ్ ఫీతో ఫ్రాన్స్ పార్లమెంటు సభ్యుల ప్రతినిధి వరాలకు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు

పెకింగ్‌ను గుర్తించడానికి ఫ్రాన్స్ చేస్తున్న యత్నం అంతర్జాతీయంగా ఒక ప్రత్యేకమైన పరిణామమని, ఫ్రాన్స్ కనుక పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించినట్లయితే దౌత్యరీత్యా చైనా ప్రభుత్వ ఏకాకితనం తగ్గడానికి పూర్తిగా సహకరించినట్లే కాగలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఫ్రాన్స్ పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించవలసి వస్తే ఈ బృందం సభ్యులు నృత్య ప్రదర్శన చేస్తారు.

నాగా అసెంబ్లీలో అధికార పక్షానికి పూర్తి మెజారిటీ

కోహిమా జనవరి 19 (పి టి ఐ)

46 స్థానాలుకల నాగాలాండ్ అసెంబ్లీలో 38 స్థానాలు అధికార పక్షానికి లభించినాయి

అందులో 14 స్థానాలు పోటీలేకుండానే నాగా నేషనలిస్టు పక్షానికి లభించాయి.

మిగిలిన స్థానాలలో 11 డెమోక్రటిక్ పార్టీకి లభించాయి ఇదను ఇండిపెండెంటు అభ్యర్థులు ఎన్నికైనారు

నూతనంగా మెజారిటీ పక్ష నాయకుని ఎన్నిక ఈనెల 22వ జరుగుతుంది.

ఇండియాలో బెల్జియం రాజదంపతుల పర్యటన

బ్రసెల్స్, జనవరి 19 (ఎ ఎఫ్ పి)

బెల్జియం రాజదంపతులు వచ్చేనెల 11వ తేదీ నుండి భారతదేశంలో పర్యటన జరపనున్నట్టు అధికార ప్రకటన వెలువడింది

బర్మా, పాకిస్తాన్ విదేశాంగ మంత్రుల చర్చలు

రంగూన్, జనవరి 19 (రాయిటర్)

పాక్ విదేశాంగమంత్రి భుట్టో బర్మా విదేశాంగమంత్రితో కలసి ఉభయదేశాల సంబంధాలు మెరుగుపరచుట గురించి చర్చించినట్టు అధికార వర్గాల వారు పేర్కొంటున్నారు

నికోసియాలో సమితి ప్రత్యేక ప్రతినిధి పర్యటన

నికోసియా సైప్రస్ జనవరి 20

సైప్రస్ వారా తంలో పర్యటించ టానికి వచ్చిన ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ జోసీ రాల్జ్ బెన్నెట్ (గ్రాటమాన్ . సభ్యుల నికోసియాలో పర్యటనలో గ్రీక్ టర్కిష్ సైప్రియట్ నాయకులతో సమావేశం అయి పరిస్థితి గురించి చర్చించారు.

రాయబారి బెన్నెట్ జనరల్ కార్యాలయ తరఫున ప్రత్యేక రాయబారి రాల్జ్ బెన్నెట్ గ్రీక్ టర్కిష్ సైప్రియట్ నాయకులతో సమావేశమై ఆ ప్రాంతపు పరిస్థితి గురించి చర్చించారు. ఆ తరువాత ఆయన ఏథెన్సు, అంకారా, నికోసియా నగరాలకు వెళ్ళి అక్కడి ప్రభుత్వాలకు నివేదిస్తారు.

చైనా కేశవస్వామి బ్రహ్మోత్సవం

[illegible]

Editor: Gora Sastry

మద్య నిషేధంపై బహిరంగ విప్లవం

కోయంబత్తూరు జనవరి 19 (పి టి ఐ)

మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించదలచిన బి అర్జునన్ అనే పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను, మురళి అనే మరొక వ్యక్తిని సాయంత్రం కస్టడీలోకి తీసుకున్నారు.

అర్జునన్ ఇక్కడ ఆర్ యస్ పురం పోలీసు స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నాడు. మురళి ఆరోడ్డు నివాసి

ఆరోడ్డు పట్టణంలో జనసమ్మర్దంగల ప్రాంతంలో పేటి సాయంత్రం కాపు పారాతయారు చేయడం ద్వారా మద్య నిషేధ చట్టాన్ని తాను ఉల్లంఘించదలచినట్లు పేర్కొంటూ అర్జునన్ బహిరంగంగా కరపత్రాలు పంచిపెట్టాడు

అరెస్టు చేయబడిన సందర్భంలో అర్జునన్ పోలీసు యూనిఫారం ధరించి ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు కాపు పారా తయారు చేయడానికి అవసరమైన వస్తువులు మురళి వద్ద ఉన్నాయి

తాము పారా తయారు చేయాలనిన చోటికి వెడుతున్న సమయంలో వీరిద్దరని పోలీసులు అరెస్టు చేసారు

గొలగూడెం-శ్రీరామనగర్ రోడ్డు

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం జనవరి 20

సుమారు 11 వేల గుంపాయల ఖర్చుతో వేయ రోడ్డు, వెంకటాపురం బ్లాకులోని గొల్లగూడెం శ్రీరామనగర్ గ్రామాలకు తిప్పే నిమిత్తం శ్రమదానం చేసి వేయబడింది వెంకటాపురం బ్లాకు అధికార్యలో ఈ రోడ్డు వేసారు

బాలికనువేధించి నందుకు కమారెడ్డి విద్యార్థి-సస్పెన్షన్

కామారెడ్డి జనవరి 20

స్థానిక జేనిక్ హైస్కూలు విద్యార్థి జి సత్యయ్యను విద్యార్థినులను వేధించుతున్నాడనే పేరుపై ప్రిన్సిపాల్ క్రమశిక్షణా చర్యగా రోజులు సస్పెండ్ చేశారు.

కలకత్తాలో సహాయక చర్యల కొనసాగింపు

నగరంలోను పరిసర జిల్లాలలోను పూర్తి ప్రశాంత పరిస్థితి

కలకత్తా జనవరి 19 (పి టి ఐ)

కలకత్తాలోను, 24 పరగణాలు వాడియా జిల్లాలలోను పూర్తి ప్రశాంత పరిస్థితులు ఉన్నట్టు సమాచారం అందడంతో పునరావాస కార్యక్రమాలపట పోలీసులు నేడు ఎక్కువశ్రద్ధ వహించారు.

నిన్న సాయంత్రం వరకు మొత్తం 14 853 నిర్వాసితులు నగరంలోని తమ నివాసాలకు తిరిగి వెళ్ళారు

దోపిడి జరిగిన ఆ సిలో 80 వేలకు పైగా విలువచేసే సొత్తును స్వాధీనపరచుకొన్నట్టు పోలీసులు పేర్కొన్నారు

దోపిడి నేరాలపై 145 మంది వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది

కర్ఫ్యూ మరికొంత సడలింపు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేన్ నేరాతి ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పై విషయాలను తెలియచేసారు

పూర్తిగా మామూలు పరిస్థితులు నెలకొనేవరకు నగరంలో సైనికులను ఉపయోగించడం జరగదనీ పరిపాలన క్రమంగా పోలీసులకు అప్పగిస్తే పెట్టగలరని పేర్కొంటూ ఇది ఎప్పటికి పూర్తయిందో తాము చెప్పలేమని శ్రీ సేన్ అన్నారు

కర్ఫ్యూ ఆంక్షలలోనున్న ప్రాంతాలలో రేపటినుండి కర్ఫ్యూ సడలి చబడగలదని రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటలవరకు కర్ఫ్యూ ఆంక్షలలో ఉంటుందని అయనచెప్పారు

కలకత్తాలో మృతుల సంఖ్య 104

కలకత్తాలో అల్లరులలో మొత్తం 104 మంది మరణించారనీ, వీరిలో 89 మందిని పోలీసు కాల్పులలో చనిపోయారని అయన పేర్కొన్నారు గాయపడ్డవారి సంఖ్య 662

వివిధ నేరాలపై ఇప్పటివరకు 6,692మంది పోలీసులు నగరంలో అరెస్టుచేశారు

సహాయక చర్యలు

సహాయక చర్యల గురించి శ్రీ సేన్ మాట్లాడుతూ, 14 వేల మందికి ఆహారం సరఫరా చేస్తున్నారనీ, 90 వేల మందికి ఆహారపదార్థాలను ఇస్తున్నారని చెప్పారు

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటి, ఇతర అనధికార సంస్థలు కూడా సహాయక చర్యలను నిర్వహిస్తున్నాయి

ఈనెల 22వ తేదీవాటికి నిర్వాసితులు అందరు తమతమ గృహాలకు తిరిగి వెళ్ళగలరని శ్రీ సేన్ ఆశాభావం వెలిబుచ్చారు

దక్షిణ వియత్నాం సైనిక ప్రభుత్వం

(2వ పేజీ తరువాయి)

నిర్వాలి ఇదు మూలంగా ప్రజల బాధలేమిటో సైనికాధికారులు తెలిసికొనగలగడమే కాక, ప్రజలకు ప్రభుత్వ కార్యాలలో తాము కూడా పాలొంటున్నామనే తృప్తికూడ కలగడానికి అవకాశ ఉంటుంది విజయమైన ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపన కావడానికి ఇంకా చాలాకాలం పట్టుతుంది వియత్నాం ప్రజలు దానికి తగిన స్థితిలో ఇంకా లేరు

జనరల్ డ్వాంగ్ వాన్ మిన్

విప్లవ నాయకుడు జనరల్ డ్వాంగ్ వాన్ మిన్ చాలా గట్టివాడు. దృఢబుద్ధిగలవాడు; సమరశీలగలవాడు కనుకనే అయనకు సైగాన్‌లో రాజకీయోద్యోగానికన్న యుద్ధరంగంలో శత్రువు పోరాట చేయడమే ప్రీతి అయినప్పటికి దేశానికి అత్యవసరమైనప్పుడు ఆయన కనీవరకు బాధ్యతలను కూడ వహించడానికి ఎప్పుడూ వెనుదీయలేదు రాజకీయమైన ఆశలు తనకులేవనిఅయన చెప్పినప్పుడు; అమాటలలోని సత్యాన్ని వక్రీకరించడంలేదు అయనకు సహాయభూతముగా వున్నదిఇద్దరు. ఒకరు జనరల్ లెవాన్ మే — ఈయన మంచి ఆలోచనపరుడు, చక్కని ప్రణాళికలను నిర్మించగలరు వృత్తిరీత్యా మాటాడ గలరుకూడా ఈ విషయంలో జనరల్ డ్వాంగ్ వాన్ మిన్ కన్న కూడ ప్రతిభాశాలి. రెండవవారు జనరల్ టూన్ వాన్ దాన్ ఈయనకు ఆత్మ విశ్వాసంమెండు. సైనిక విషయాల్లో మంచి అనుభవంకలవాడు ప్రస్తుతం రక్షణశాఖకు మంత్రిపదవిని వహించి ఉన్నారు.

పానకంలో పుడక

విప్లవవర్గపై నిరాధికారులుపన్నెండు గురున్నారు. కాని ఇదులో ఒకడు మాత్రం మిగతావాళ్ళతో కలసిమెలసి ఉండే రకంగాదు, అతడు పేరు జనరల్ టూన్ థట్ దిన్. ముదుముందు ఏవైన కలతలు కలహాలు ఏర్పడడానికి ఇతడు కారణభూతుడుకావచ్చు ఇతడు పూర్వపు రాజకుటుంబానికి చెందినవాడు, మిగతా సైనికాధికారు లందరికన్న చిన్నవాడు ఇతడు కొంచెం దురుమతవాడు కలవాడు. కోపిష్టికూడా, ప్రస్తుత రక్షణశాఖకు మంత్రిత్వం వహించి ఉన్నాడు. చివరికోలుల దాకా అతడు మగాడిన్ డెమకు విశ్వాసంగా ఉండి ఆఖరు తరంలో విప్లవ కారులతో కలసి విప్లవం జయప్రదం కావడానికి చాల తోడ్పడ్డాడు వ్యక్తి గతంగా అతనికి పెద్ద ఆశలే ఉన్నట్లు తోస్తుంది. అయితే రాజకీయ గా ఏమీ అంత మంచి పేరు సంపాదించుకోలేదు వెళ్ళిన ఆగస్టులో అధ్యక్షుడు జెమ్ యొక్క మిలిటరీ గవర్నర్ హోదాలో సైగాన్‌లో చాలమందిని అరెస్టు చేయించాడు. చాలమంది వియత్నాం ప్రజలకు అతనంటే భయమే ఇతను ఎంతవరకు మిగిలిన సైనికాధికారులతో మంచిగా ఉంటాడనేది సందేహాస్పదమే.

వియత్ కాంగ్ వైఖరి

విప్లవ విజయంపట్ల వియత్ కాంగ్ వైఖరి తెలుసుకొనదగినది. సైగాన్‌లో విప్లవం జరగబోతున్నదని తెలియగానే, దక్షిణ వియత్ నామ్‌లో మిగిలినరోజుల్ సైనికసహాయం అంతగా ఉండదని ఉద్దేశంతో మిగిలిన చిన్నపట్టణాలను వశపరచుకొనే వియత్ కాంగ్ వశం చేసుకోదలచినది. కాని అనుకొన్న రీతినిజరగలేదు. సైనికాధికారులు వియత్ కాంగ్‌పన్నుగడలను ముందే గ్రహించి తగినంత సైన్యాన్ని చిన్న పట్టణాలలో కూడ కావలా ఉంచారు. కమ్యూనిస్టుదళాలు అధికారం వశపరచుకోవడానికి ప్రయత్నించాయిగాని వాళ్ళఆటలుపాగలేదు

దక్షిణ వియత్నాం సైనికాధికారులు ఇంతవరకూ చూపిన తెలివి తేటలను బట్టి ఆలోచించగా భవిష్యత్తులో దేశం బాధల పాలవుతుందేమో అని భయపడవక్కరలేదు. చాలత్వరలో స్థితిగతులను మామూలు స్థితికి తిసుకురాగలిగారు ప్రభుత్వంలో వచ్చిన మార్పును ప్రజాబాహుళ్యం హర్షిస్తున్నది అంతర్గత కలహాలు రాకుండగా జాగ్రత్తలు తీసుకోగలిగినట్లయితే దేశానికి క్షేమం చేకూరవచ్చు. ప్రజాదరణ పొంది వున్న తాత్కాలిక ప్రభుత్వం వియత్ కాంగ్ పేనలమ తత్వరలో చేపడించి, దక్షిణ వియత్నాంలో శాంతి భద్రతలు వెలకొల్పగలదని మనం ఆశించవచ్చు.

[ఫోరం వర్సెస్]

సమష్టి వ్యవసాయ పద్ధతి ప్రవేశపెడితే తీవ్ర పరిణామాలు తప్పవు

రాజ్‌కోట్ రైతుల సభ తీర్మానం

రాజ్‌కోట్ జనవరి 20 (యు ఎన్ ఐ)

కమ్యూనిస్టుదేశాలలో వలె సమష్టి లేక సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టడానికి యత్నించినట్లయితే తీవ్రమైన పరిణామాలు సంభవించగలవని సౌరాష్ట్ర రైతులు నిన్న హెచ్చరించారు.

సౌరాష్ట్ర భూతత్వ సమాజ్ అధ్వర్యాన జరిగిన సమావేశంలో రైతులు పైవిధంగా హెచ్చరిస్తూ తీర్మానించారు

ఈ హెచ్చరికను ప్రభుత్వం చెవిన పెట్టకపోతే శాంతియుత పద్ధతిలో నిరాకరణకు దిగవలసి వస్తుందని వారు పేర్కొన్నారు

రాజ్యాంగం 17వ సవరణను వ్యతిరేకించడానికి ఏర్పాటుచేసిన ఈ సమావేశాన్ని శ్రీ యం ఆర్. మసానీ ప్రారంభోత్సవం జరిపారు. అయన ఉపన్యసిస్తూ విద్యార్థులకు జీవితంలో ఒక లక్ష్యం వుండాలని, సాంకేతిక ఆంగ్ల శబ్దాల విషయంలో వాటిని యథాతథంగానే వినియోగించుకొని మాతృభాషలో విద్యా బోధన చేయాలని చెప్పారు.

మనదేశం సాధించింది రాజకీయ అర్థిక స్వాతంత్ర్యం మాత్రమేనని శ్రీ శ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు)ఉపన్యసిస్తూ అన్నారు

అయన ఉపన్యాసం కొనసాగిస్తూ ఇంకా యిలా అన్నారు

"విద్యార్థులు శక్తివంతంగా కృషిచేసి జీవితంలో వాస్తవిక స్వాతంత్ర్యాన్ని సాధించాలి జీవితంలో వాస్తవిక స్వాతంత్ర్యమంటే ప్రజలకు కనీసావసరములైన ఆహార వస్త్ర నివాసములు, సంతృప్తికరంగా సమకూర్చాలి "

పాశ్చాత్య గ్రంథ భాషను తొలగించటానికి, శిష్ట వ్యవహార భాషను ప్రవేశపెట్టటానికి విద్యార్థులు పటిష్టమైన పద్ధతిని అవలంబించాలని శ్రీ శ్రీ సూచించారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాజ్య జనరల్ కార్యదర్శి శ్రీ వి. సత్యనారాయణ, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఒకవందేళ్ళ క్రిందటి, రాష్ట్రంలో పటిష్టమైన సమాజ్యము రూపొందించటానికి తమ సంస్థ సహకరిస్తుందని తెలిపారు హిందూ మహాసముద్రంలోకి నిడివ అమెరికా కౌశాదాలానికి ప్రవేశానుమతి నిచ్చిన భారత ప్రభుత్వ దృక్పథాన్ని అయన పై సందేశంలో విమర్శించారు.

కాష్ట్ర) జానపద వస్త్ర కాన్పులు స్పీకర్లు శ్రీ టి. వాగిరెడ్డి ప్రభృతులు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సందేశాలు పంపారు

విద్యార్థుల సమాజ్య యిప్పుడు రెండు వర్గాలుగా చీలిపోయిందని వీటిలో ఒక వర్గానికి కార్యదర్శి పదవి మండి రాజీనామా చేసినట్లు అరోపించబడిన శ్రీ కె వాగేశ్వర రావు కాయకత్వం వహిస్తున్నాడని తెలుస్తుంది ఈ నెల 26.27 తేదీలలో గుంటూరులో ఒక పోటీ సమావేశం ఏర్పాటు చేయటానికి ప్రయత్నం చేస్తున్నాడని కూడా తెలుస్తుంది,

గత సంవత్సరం ఆగస్టు మాసంలో హైదరాబాద్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో శ్రీ వాగేశ్వరరావు రాజీనామా చేశారనీ ఆకెళ్ల శ్రీ దేవరాజ్ కార్యదర్శి పదవికి ఎన్నికైనారని తెలుస్తున్నది

శ్రీ వాగేశ్వరరావు రాజీనామాచేయలేదని కొందరు పెద్దలు సమర్థయిస్తున్నందువల్ల అయన జనరల్ కార్యదర్శి పదవిని నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. అయన కార్యవర్గంలో అధిక సభ్యులు తన పదవికి రాజీనామాలు చేశారు సభ్యులను తన పదవికి రాజీనామాలు చేయకుండా అడ్డుకొనటానికి ప్రయత్నించినట్లు తెలుస్తుంది.

బెజవాడ న్యాయవాదుల సంఘ ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జనవరి 20

ఈ నెల 16వ జరిగిన బెజవాడ న్యాయవాదుల సంఘ ఎన్నికలలో సంఘ మాజీ కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికైనారు. అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు ముద్దా వారాయణ శర్మ వి వి ఎస్ రామకృష్ణ, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు కె. రంగనాయకులు, యం. వి. రామచంద్రరావు, శ్రీ సి సూర్యనారాయణ రావు సభ్యులు శ్రీయుతులు వి. రామయ్య కె సత్యనారాయణ, కె వాగభూషణ రావు ఎ రామనాథం, కౌదరి

'మత విద్వేషాలను రెచ్చగొట్టరాదు'

భారత, పాక్ ప్రజలకు మోత్లిజ్ విజ్ఞప్తి

లండన్, జనవరి 20 (రాయిటర్)

మత విద్వేషాలను రెచ్చగొట్టడం "హేయ మైన నేర"మని పేర్కొంటున్నటువంటి మూఢ నమ్మకాలకు కావివ్వరాదని భారత, పాకిస్తాన్ లకు బిటన్‌లోని పాక్ సందేశ సంఘాధ్యక్షుడు యం ఎ. మోత్లిజ్ విన్న విజ్ఞప్తి చేసారు.

ఈ విజ్ఞప్తి పత్రాన్ని భారత పాకిస్తాన్ ప్రభుత్వాలకు అందచేయవలసినదని రెండు దేశాల హైకమిషనర్లను ఆయన కోరారు.

ఆయన తమ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

"భారత, పాకిస్తాన్‌లలో అధిక సంఖ్యాకులు కల హిందూ, ముస్లిమ్ మతాల మధ్య ద్వేషం అన మాటలు నెలకొని తత్ఫలితంగా వేలాది మంది లోగడ బలిఅయారు, అటువంటి హేయమైన సంఘటనలు పునరావృత్తమవుతున్నట్టు కనిపిస్తున్నది

"మానవజాతి భద్రత దృష్ట్యా అటువంటిమూఢాభిప్రాయాలకూ, విషపూరిత మత విద్వేషానికీ కావివ్వకుండా ఉంచాము

గ్రాంథిక భాషను తొలగించడానికి విద్యార్థులు ఉద్యమం సాగించాలి

స్టూడెంట్ ఫెడరేషన్ 29వ మహాసభలో శ్రీ శ్రీ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ జనవరి 20

ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల సమాజ్య 29 వ సమావేశం, మొన్నటివరకు ఇక్కడ మహాకవి శ్రీ శ్రీ అధ్యక్షతన జరిగినది

విద్యార్థుల సమాజ్య కార్యదర్శి శ్రీ బి జి వి దేవరాజ్ అతిథులకు స్వాగతం చెప్పారు వరిపోసు జిల్లాల నుండి వచ్చిన దాదాపు 150 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థానికకళాశాల అధ్యాపకులు శ్రీ జి కృష్ణారావు సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు. అయన ఉపన్యసిస్తూ విద్యార్థులకు జీవితంలో ఒక లక్ష్యం వుండాలని, సాంకేతిక ఆంగ్ల శబ్దాల విషయంలో వాటిని యథాతథంగానే వినియోగించుకొని మాతృభాషలో విద్యా బోధన చేయాలని చెప్పారు.

మనదేశం సాధించింది రాజకీయ అర్థిక స్వాతంత్ర్యం మాత్రమేనని శ్రీ శ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు)ఉపన్యసిస్తూ అన్నారు

అయన ఉపన్యాసం కొనసాగిస్తూ ఇంకా యిలా అన్నారు

"విద్యార్థులు శక్తివంతంగా కృషిచేసి జీవితంలో వాస్తవిక స్వాతంత్ర్యాన్ని సాధించాలి జీవితంలో వాస్తవిక స్వాతంత్ర్యమంటే ప్రజలకు కనీసావసరములైన ఆహార వస్త్ర నివాసములు, సంతృప్తికరంగా సమకూర్చాలి "

పాశ్చాత్య గ్రంథ భాషను తొలగించటానికి, శిష్ట వ్యవహార భాషను ప్రవేశపెట్టటానికి విద్యార్థులు పటిష్టమైన పద్ధతిని అవలంబించాలని శ్రీ శ్రీ సూచించారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాజ్య జనరల్ కార్యదర్శి శ్రీ వి. సత్యనారాయణ, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఒకవందేళ్ళ క్రిందటి, రాష్ట్రంలో పటిష్టమైన సమాజ్యము రూపొందించటానికి తమ సంస్థ సహకరిస్తుందని తెలిపారు హిందూ మహాసముద్రంలోకి నిడివ అమెరికా కౌశాదాలానికి ప్రవేశానుమతి నిచ్చిన భారత ప్రభుత్వ దృక్పథాన్ని అయన పై సందేశంలో విమర్శించారు.

కాష్ట) జానపద వస్త్ర కాన్పులు స్పీకర్లు శ్రీ టి. వాగిరెడ్డి ప్రభృతులు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సందేశాలు పంపారు

విద్యార్థుల సమాజ్య యిప్పుడు రెండు వర్గాలుగా చీలిపోయిందని వీటిలో ఒక వర్గానికి కార్యదర్శి పదవి మండి రాజీనామా చేసినట్లు అరోపించబడిన శ్రీ కె వాగేశ్వర రావు కాయకత్వం వహిస్తున్నాడని తెలుస్తుంది ఈ నెల 26.27 తేదీలలో గుంటూరులో ఒక పోటీ సమావేశం ఏర్పాటు చేయటానికి ప్రయత్నం చేస్తున్నాడని కూడా తెలుస్తుంది,

గత సంవత్సరం ఆగస్టు మాసంలో హైదరాబాద్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో శ్రీ వాగేశ్వరరావు రాజీనామా చేశారనీ ఆకెళ్ల శ్రీ దేవరాజ్ కార్యదర్శి పదవికి ఎన్నికైనారని తెలుస్తున్నది

శ్రీ వాగేశ్వరరావు రాజీనామాచేయలేదని కొందరు పెద్దలు సమర్థయిస్తున్నందువల్ల అయన జనరల్ కార్యదర్శి పదవిని నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. అయన కార్యవర్గంలో అధిక సభ్యులు సభ్యులను తన పదవికి రాజీనామాలు చేయకుండా అడ్డుకొనటానికి ప్రయత్నించినట్లు తెలుస్తుంది.

విజయవాడలో కుందుర్తి సత్యనారాయణమూర్తికి సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జనవరి 20

విజయవాడ, శ్రీశైలం మొదలైన పుణ్యక్షేత్రాలలోని పెద్దదేవాలయాల దేవతా మూర్తులను అలంకరించడంలో నిపుణులైన శ్రీకుందుర్తి సత్యనారాయణ మూర్తికి ఈ నెల 12వ ఇక్కడ శ్రీక్షేత్రం కాటమల్లేశ్వర దేవాలయంలో సన్మానం జరిగింది. ఈ సందర్భంలో అయనకు "అలంకార శాస్త్రశాస్త్ర" అన్న బిరుదును బహూకరించారు. శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య సన్మాన పత్రము అధ్యక్షత వహించారు. శ్రీ మల్లెల శ్రీరామమూర్తి పత్రము ప్రారంభించారు. శ్రీ మాదిరెడ్డి సూర్యనారాయణ సన్మాన పత్రం చదవటంతో సభ ప్రారంభమైనది. దేవాలయ నిర్వహణాధికారి శ్రీ రాయ వంగేశ్వర్లు పోయిగాలు పలికినకు పొన్నగంటి సత్యనారాయణ సందేశం అధ్యక్షత ప్రారంభకలను పుష్పమాలాలంకృతులను చేసారు.

సన్మాన సంఘం తరపున శ్రీ కూరపాటి కృష్ణమూర్తి శ్రీ సత్యనారాయణ మూర్తికి సన్మాన పత్రాన్ని సమర్పించి రు. 58 లను బహూకరించారు. సంఘ అధ్యక్షుడు పాధ్యక్షుడు శ్రీయుతులు జస్టిస్ లాల్ కస్తూరి సత్యనారాయణకు మాతృదేవస్థానం కాశ్మీరి శాలువను యిచ్చి సత్కరించారు శ్రీయుతులు మాదేటి రామమోహన్ రావు, గుడివాడ పేర్రాజు ఎస్ దుర్గారావు, ఏ హెచ్. శ్రీనివాసరావు వి. శంకరయ్య మన్న లక్ష్మీనారాయణ కొణగంటి సూర్యనారాయణ నందిపాటి సత్యనారాయణ మాదేటి. మాధవరావు. ప్రభృతులు శ్రీ మూర్తిని మాతృదేవస్థానం సత్కరించారు. విజయవాడ బ్రాహ్మణయాజ్ఞిక సంఘం పూజాపురోహిత సంఘం సన్మాన పత్రాలను సమర్పించాయి.

సభాధ్యక్షులు శ్రీ నీలం రాజు వెంకటశేషయ్య శ్రీ సత్యనారాయణ మూర్తి అలంకారశాస్త్ర నిధికారి అనే బిరుదును సభలో బహూకరిస్తూ ఈ బిరుదుకు అయన అర్హుడు గమకనే తామంగీకరించుచున్నామన్నారు

శ్రీయుతులు మాదేటి రామమోహన్ రావు అన్నవరపు సుబ్బారావు గుడివాడ పేర్రాజు జి రామస్వామిశర్మ అప్పారావు ప్రభృతులు శ్రీ సత్యనారాయణమూర్తిని అభినందిస్తూ ప్రసంగించారు పండితులు శ్రీ, యం బుచ్చిలింగయ్యశాస్త్రి శ్రీ కుందుర్తి సత్యనారాయణమూర్తిని అభినందిస్తూ పద్యాలలో పద్యాలను చదివారు. బందరు గుడివాడ, భీమవరం, పెనుగొండ మున్నగు ప్రాంతాలనుండి వచ్చిన పండితులను సన్మానపత్ర కార్యదర్శి చదివారు

శ్రీ సత్యనారాయణమూర్తి సమాధానమిస్తూ తమ వృత్తిని స్థిరపరచడానికి కలిగిన కారణాలను వివరించారు శ్రీ సత్యనారాయణశాస్త్రి, శ్రీ నీలం రాజు వెంకటశేషయ్య శ్రీ మల్లెల శ్రీ రామమూర్తి గారలను పండితులను శాలువలతో సత్కరించారు

ఫారోజా భూకంపం బొంబాయి వేధశాలలో రికారు

బొంబాయి జనవరి 19 యు ఎన్ ఐ

తూర్పు పాకిస్థాన్ లో సంభవించిన భూకంపం భారతదేశం కూడా మానవ ప్రకంపనలు నిన్న సాయంత్రం 3 40 గంటలకు బొంబాయి లో కొంతసేపు కలిగినట్లు వార్తలు వెలువడినవి

బొంబాయి నుండి 1145 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఏర్పడినట్టు పిసిమొగా ఫోరిక్రాడ్డుపరిశీలన

జాంజిబార్‌లో విదేశీయులకు పౌరహక్కులు లభించకపోవచ్చు

ఫీల్డ్ మార్షల్ అకెల్లా ప్రకటన

దారుస్సలామ్ జనవరి 19 (పి టి ఐ)

సాయుధ తిరుగుబాటు ద్వారా అధికారం కైవసం చేసుకొన్న మాతవ ప్రభుత్వపాలనలో అరబ్‌లు, ఆసియా యూరప్ జాతులవారికి జాంజిబార్ పౌరహక్కులు లభించడం సాధ్యపడకపోవచ్చునని "ఫీల్డ్ మార్షల్" జాన్ అకెల్లా పేర్కొన్నారు.

జాంజిబార్ తిరుగుబాటు నాయకుడు అకెల్లా ప్రస్తుతం ఇక్కడ టాంగనీకా హోంమంత్రి అతిథిగా ఉన్నారు.

జాంజిబార్‌లో 60 వేలమంది అరబ్బులు 20 వేల మంది ఆసియా జాతులవారు, కొన్ని వందలమంది యూరోపియనులు ఉన్నారు మొత్తం ఈదేశ జనాభా మూడున్నర లక్షలు

తిరుగుబాటు ప్రారంభంలో పోలీసు బ్యారక్స్‌పై దాడి విల్లంబులతో చేతన అమచరులు జరిపినట్టు అయన పేర్కొన్నారు

హత్య జరిగిందన్న అనుమానంపై ఐదుగురి అరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)

విదుర్రోలు, జనవరి 20

ఈ నెల 1వ తేదీ రాత్రి మొన్నురంగయ్య మరణించిన సందర్భంలో హామ్నారు పోలీసు అధికారులు విదుర్రోలుకు చెందిన కొల్లిరత్తయ్య వై, యాదారావు మన్నవ లింగయ్య దేవరపల్లి గురవయ్య వాసులాసుదాసులను అరెస్టు చేసారు. అరెస్టు అయిన అందరినీ జైలు నిర్బంధంలో వుంచారు

ఈ మరణంతో సంబంధమున్న మరొకడు పట్టుబడవలసి వున్నది రంగయ్య ఈ నెల 1వ తేదీ రాత్రి డి కమల అనే అమెతో కలసి వస్తుండగా అయనను అనుమానితులు కొట్టి చంపివట్టు అరోపించబడినది. పోలీసు అధికారులు ఐ.పి.సి 302వ సెక్షన్ క్రింద కేసును రిజిస్టర్ చేసి పరారీలో వున్న వ్యక్తి కొరకు గాలిస్తున్నారు

మలేసియా ప్రతినిధి వర్గం ఆఫ్రికా పర్యటన

సింగపూర్, జనవరి 19

మలేసియా ప్రతినిధి వర్గం ఒకటి రేపు ఆఫ్రికాకు వెళ్ళనున్నది మలేసియా ఇండోనేసియా వివాదాన్ని గురించి ఆఫ్రికాలో తెలియ చెప్పడానికై ఈ ప్రతినిధి వర్గసభ్యులు ఆఫ్రికాలో పర్యటించ నున్నారు.

ఆకాశవాణి

బుధవారం 22-1-64

హైదరాబాద్-ఎ

405 4 మీ 740 కిలోహెర్జ్

ఉ 6-30 మంగళప్రభాతం: కార్యక్రమవివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: 6.55 మా ముఖాముఖి 7.00 తెలుగులో వార్తలు 7-15 ఎ గోపాలం 7-45 భాగ్యనగర పోలీస్ పారమర్శ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 దేశభక్తి గీతాలు: బృందగానం 8-30 కె జానకిమ్మ 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికులకార్యక్రమము (విజయవాడ నుండి రేలి) 1.00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 కె ఎమ్ డొమినోగోస్ నరొయిలిన్ 1.40 హిందీలో వార్తలు 1 50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వరకు 2-10 ఉర్దూలో వార్తలు 2-20